## చంద్రయాన్-3కి ముహూర్తం ఖరారు..



శ్రీహరికోట, జూన్ 28 (మనం న్యూస్) : ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోన్న చంద్రయాన్-3 ప్రయోగానికి ముహూర్తం ఖరారయ్యింది. జులై 13 మధ్యాహ్నం 2.30 గంటలకు జాబిల్లి వైపు దూసుకెళ్లనుంది. ఈ విషయాన్ని ఇస్రో అధికారికంగా ప్రకటించింది. ఈ మిషన్‌కు సంబంధించిన పనులు ఇప్పటికే దాదాపు పూర్తయినట్లు సమాచారం. యువ శాస్త్రవేత్త వీరముత్తుయేల్ సారథ్యంలో రూపుదిద్దుకున్న ఈ ఉపగ్రహం అనుసంధాన పనులతోపాటు రోవర్, ల్యాండర్ బిగింపు పనులు ఏకకాలంలో చేస్తున్నారు. శ్రీహరికోటలోని షార్ నుంచి జీఎస్ఎల్వీ ఎం-3 భారీ వాహకనౌక ద్వారా ఈ ప్రయోగం చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం రూ.615 కోట్లు కేటాయించింది. ఇక చంద్రయాన్-1ను 2008లో చేపట్టగా.. అది విజయవంతంగా చంద్రుడి ఉపరితలంపై నీటి జాడలను గుర్తించిన విషయం తెలిసిందే. అయితే, అది రెండేళ్ల పాటు పనిచేసే విధంగా రూపొందించినప్పటికీ.. దాదాపు ఏడాదిలోనే దాంతో సంబంధాలు తెగిపోయాయి. చంద్రుడి చుట్టూ తిరుగుతూ మొత్తం 312 రోజులు సేవలు అందించిన తర్వాత.. ఆ మిషన్ ముగిసినట్లు ఆగస్టు 2009లో ఇస్రో ప్రకటించింది. అనంతరం చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని ఆవిష్కరించడమే లక్ష్యంగా ఇస్రో చేపట్టిన చంద్రయాన్-2.. చంద్రుడి ఉపరితలంపై సాఫ్ట్‌ల్యాండింగ్ సమయంలో విఫలమైంది. అయినప్పటికీ ఎనిమిది సాంకేతిక పరికరాలతో కూడిన ఆర్బిటర్ మాత్రం చంద్రుడి కక్ష్యలో విజయవంతంగా తిరుగుతోంది. తాజాగా చేపడుతోన్న చంద్రయాన్ 3 ఈ మిషన్ విజయవంతమైతే మాత్రం భారత అంతరిక్ష పరిశోధనలో కీలక అడుగుపడినట్లే.

## ఆయన దార్శనికుడు..

న్యూఢిల్లీ, జూన్ 28 : మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. పీవీ 102వ జయంతి సందర్భంగా ఆయన్ను గుర్తుచేసుకున్న మోదీ.. పీవీ ఎంతో దూరదృష్టి కలిగిన నేత అని కొనియాడారు. అంతేకాకుండా దేశాభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని ప్రశంసించారు. 'పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన్ను స్మరించుకుంటున్నాం. ఆయన దూరదృష్టి, దేశాభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత ఎనలేనివి. జాతీయ ప్రగతికి ఆయన చేసిన అమూల్య సేవలను మేము గౌరవిస్తున్నాం' అని ప్రధాని మోదీ ట్వీటర్లో పేర్కొన్నారు. ఆయన దార్శనికుడని కొనియాడారు. పీవీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నివాళులు అర్పించింది. 'భారత ఆర్థిక వ్యవస్థలో సరళీకృత సంస్కరణలను తెచ్చిన పీవీని.. ఆయన జయంతి సందర్భంగా గుర్తుచేసుకుంటున్నాం. స్థానికంగానే కాకుండా విదేశీ గడ్డపైనా భారత్ పునర్ ఆవిష్కరించిన రాజనీతిజ్ఞుడు పీవీ నరసింహారావుకు వినయపూర్వక నివాళులు' అని కాంగ్రెస్ పార్టీ ట్వీట్ చేసింది. పీవీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

## జూలై 14 ఫ్రాన్స్‌కు ప్రధాని

పారిస్, జూన్ 29 : జూలై 14 ఫ్రాన్స్ జాతీయ దినోత్సవానికి ప్రధాని నరేంద్రమోడీ గౌరవ అతిథిగా హాజరుకాబోతున్నారు. పారిస్లోని చాంప్స్ ఎలిసీస్లో జరిగే బాస్టిల్ డే ఫ్లైపాస్ట్‌లో భారత వైమానిక దళానికి చెందిన మూడు రాఫెల్ యుద్ధవిమానాలు పాల్గొనున్నాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆహ్వానం మేరకు జూలై 14న ఫ్రాన్స్ జాతీయ దినోత్సవానికి ప్రధాని మోదీ గౌరవ అతిథిగా హాజరు కానున్నారు. అంతకుముందు, మాక్రాన్ ట్వీట్ చేస్తూ, 'ప్రియమైన నరేంద్ర, గౌరవ అతిథిగా జూలై 14 పరేడ్‌కి పారిస్‌కు మిమ్మల్ని స్వాగతిస్తున్నందుకు నేను చాలా సంతోషంగా ఉన్నాను.' అంటూ ట్వీట్ చేశారు. జూలై 14న బాస్టిల్ డే సందర్భంగా ఫ్రెంచ్ సంప్రదాయ సైనిక కవాతు పారిస్‌లో జరుగుతుంది. ప్రధాని ఫ్రాన్స్ పర్యటనలో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింతగా బలపడనుంది. ఈవెంట్ ఫ్లైపాస్ట్‌లో పాల్గొనేందుకు భారత వైమానిక దళం తమ యుద్ధ విమానాలను మోహరించనున్నట్లు అంతకుముందు భారత రక్షణ అధికారులు ధృవీకరించారు. బాస్టిల్ డే రోజున జరిగే కవాతులో భారత సైనిక బృందం కూడా భాగం అవుతుంది. గత వారం ప్రధాని నరేంద్రమోడీ అమెరికా, ఈజిప్టు దేశాల్లో పర్యటించారు. అమెరికా స్టేట్ విజిట్‌లో ప్రధాని మోడీకి అక్కడి ప్రభుత్వం బ్రహ్మరథం పట్టింది. అమెరికా ఉభయసభల సంయుక్త సమావేశంలో ప్రధాని మాట్లాడారు. ప్రెసిడెంట్ జో బైడెన్, ఆయన సతీమణి, ఫస్ట్ లేడీ జిల్ బైడెన్ ఆహ్వానం మేరకు వైట్ హౌజ్ విందులో పాల్గొన్నారు. ఈ పర్యటనలో ఇరు దేశాల మధ్య రక్షణ, శాస్త్ర సాంకేతిక రంగాల్లో వివిధ ఒప్పందాలు జరిగాయి. ఆ తరువాత ఈజిప్టు పర్యటనకు వెళ్లారు. ఈజిప్టు ప్రభుత్వం ప్రధానికి అత్యున్నత పురస్కారం అయిన 'ఆర్డర్ ఆఫ్ ది నైల్'ని ప్రదానం చేశారు.

## త్యాగనిరతికి బక్రీద్ పండుగ నిదర్శనం

- ముస్లిం సోదర సోదరీమణులకు సీఎం జగన్ బక్రీద్ శుభాకాంక్షలు



తాడేపల్లి, జూన్ 28 (మనం న్యూస్): త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ముస్లిం సోదర సోదరీమణులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ.. ఈ పండుగ జరుపుకుంటారన్నారు. త్యాగనిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమన్నారు. ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా ముస్లింలందరూ ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్ అభిలషించారు.

# దేశవ్యాప్తంగా భారీ వర్షాలు

### ఉత్తరాదిలో అతి భారీ వర్షాలకు ఛాన్స్

### భారత వాతావరణ శాఖ ఐఎండి వెల్లడి



న్యూఢిల్లీ, జూన్ 28 : రుతుపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, గోవా, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో రానున్న రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. రాబోయే ఐదు రోజుల్లో పశ్చిమ ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్‌లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. జులై 5వ తేదీ వరకూ ఉత్తరాఖండ్ వ్యాప్తంగా కుండపోత వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. డెహ్రాడూన్ తోపాటు ఉత్తరాఖండ్ లోని కొండ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొన్ని రోజులపాటు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించింది. భారీ వర్షాల నేపథ్యంలో ఉత్తరాఖండ్ ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలను అమర్‌నాథ్ యాత్ర మార్గంలో, సున్నితమైన ప్రాంతాల్లో మోహరించినట్లు అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) వి.మురుగేషణ్ తెలిపారు. మరోవైపు ఇప్పటికే ఆ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ఎనిమిది జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. మరోవైపు హిమాచల్ ప్రదేశ్ లోని పలు ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. రానున్న ఐదు రోజుల్లో ఆ రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. గోవా పనాజీ, మహారాష్ట్రకు కూడా ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. ముంబై, థానే జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అదే సమయంలో పాల్ఘర్, రాయ్ గఢ్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక ముంబైలోని పలు ప్రాంతాల్లో బుధవారం భారీ నుంచి అతిభారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# బియ్యం బదులు డబ్బులు..

బెంగళూరు, జూన్ 28 : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఐదు హామీల్లో ఒకటైన అన్నభాగ్య పథకం అమలుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పథకాన్ని జులై 1 నుంచి అమల్లోకి తీసుకురావాల్సి ఉండగా.. అందుకు అవసరమైన బియ్యం సేకరణ సాధ్యం కావట్లేదు. దీంతో సిద్ధరామయ్య సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. ఉచిత బియ్యానికి బదులుగా నగదు ఇస్తామని ప్రకటించింది. కిలో బియ్యానికి రూ.34 చొప్పున ఐదు కిలోల బియ్యానికి సమానమైన డబ్బును బీపీఎల్ ఖాతాదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్టు తెలిపింది. ఈ మేరకు బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంది. కేబినెట్ భేటీ నిర్ణయాలను రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి కేహెచ్ మునియప్ప మీడియాకు వెల్లడించారు. ''ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రకారం కిలో బియ్యానికి ప్రామాణిక ధర రూ.34గా ఉంది. బీపీఎల్ (దారిద్ర్య రేఖకు దిగువన్న ఉన్నవారు) ఖాతాదారులకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసేందుకు మేం విశ్వప్రయత్నాలు చేశాం. కానీ మన రాష్ట్రానికి అవసరమైన బియ్యాన్ని సరఫరా చేసేందుకు ఏ సంస్థ ముందుకు రావట్లేదు. ఇక, అన్నభాగ్య పథకాన్ని జులై 1 నుంచి ప్రారంభించాల్సి ఉంది. బియ్యం కొరత కారణంగా పథకం అమలును ఆపలేం. అందుకే అందుకు సమానమైన డబ్బులను ఇవ్వనున్నాం. బియ్యం అందుబాటులోకి వచ్చేవరకు.. కిలో బియ్యానికి రూ.34 చొప్పున నగదును అందిస్తాం. జులై 1 నుంచి ఈ నగదు నేరుగా ఖాతాదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుంది. ఒక రేషన్ కార్డులో ఒక వ్యక్తి ఉంటే నెలకు రూ.170 వస్తాయి. అదే ఇద్దరు వ్యక్తులైతే రూ.340, ఐదుగురు కుటుంబసభ్యులుంటే నెలకు రూ.850 జమ చేస్తాం'' అని మంత్రి వివరించారు. అన్నభాగ్య పథకం కుటుంబంలో ప్రతి ఒక్కరికి నెలకు 5 కిలోల చొప్పున బియ్యాన్ని ఉచితంగా అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇప్పటికే కేంద్రం అందిస్తున్న 5 కిలోల బియ్యానికి ఇది అదనం. అయితే ఇందుకు అవసరమైన ధాన్యం సేకరణ విషయంలో ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మాటల యుద్ధం నడిచింది. అన్నభాగ్య పథకం అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం బియ్యం ఇచ్చేందుకు నిరాకరిస్తోందంటూ కాంగ్రెస్ ఆరోపిస్తుండగా.. బియ్యం ఇస్తామని తాము ఎలాంటి హామీ ఇవ్వలేదని కేంద్రం స్పష్టంగా చెప్పింది. దీంతో ఎన్నికల హామీలను అమలు చేయడంలో సిద్ధూ సర్కారు విఫలమైందంటూ భాజపా నేతలు విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలోనే కర్ణాటక ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

## నేరుగా భక్తులకు తిరుమలలో దర్శనం

తిరుమల, జూన్ 28 (మనం న్యూస్): కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. నేరుగా క్యూలైన్ల ద్వారా భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తున్నారు. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని ఆలయ అధికారులు తెలిపారు. స్వామివారిని 69,143 మంది భక్తులు దర్శించుకోగా 26,145 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ.4.38 కోట్లు వచ్చిందని వివరించారు. ఇదిలావుంటే తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో జూన్ 30 నుంచి జూలై 2వ తేదీ వరకు మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. ఇందుకోసం గురువారం సాయంత్రం అంకురార్పణ నిర్వహించనున్నారు. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక ఏవైనా దోషాలు జరిగినా, ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా శైవాగమశాం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా శుక్రవారం మొదటిరోజు ఉదయం ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం, సాయంత్రం కలశపూజ, హోమం, పవిత్ర ప్రతిష్ఠ నిర్వహిస్తారని ఆలయ అధికారులు వివరించారు. జూలై 1న ఉదయం గ్రంథి పవిత్ర సమర్పణ, సాయంత్రం యాగశాలపూజ, హోమం, జూలై 2న ఉదయం మహాపూర్ణాహుతి, కలశోద్వాసన, పవిత్ర సమర్పణ నిర్వహిస్తారన్నారు. సాయంత్రం 6 గంటలకు పంచమూర్తులైన శ్రీ కపిలేశ్వరస్వామి, శ్రీ కామాక్షి అమ్మవారు, శ్రీ విఘ్నేశ్వరస్వామి, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ చండికేశ్వరస్వామివార్లకు ఏకాంతంగా ఆస్థానం నిర్వహిస్తామని చెప్పారు.



## రథయాత్రలో విషాధం

అగర్తలా: త్రిపురలో విషాదం చోటు చేసుకుంది. ఉనకోటి జిల్లాలోని కుమార్ఘాట్ వద్ద ఇనుముతో చేసిన జగన్నాథ రథం ఓవర్హెడ్ విద్యుత్ తీగలను తాకింది. దీంతో కరెంట్ షాక్కు గురై రథంపైనున్న ఏడుగురు మరణించారు. 15 మంది గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు మహిళలు, ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. క్షతగాత్రులను ఉనకోటి జిల్లా ఆసుపత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్న సమాచారం. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. రథానికి విద్యుత్ తీగ ఎలా తగిలిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. కాగా రథయాత్ర పండగ జూన్ 20న ప్రారంభమవ్వగా.. ఉత్సవాల ముగింపులో భాగమైన 'ఉల్టా రథ్' ఊరేగింపులో జగన్నాథ బారి ఆలయానికి వస్తుండగా బుధవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. ఈ ఘటనపై త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా స్పందించారు. మృతులకు సంతాపం ప్రకటించారు. పరిస్థితిని సమీక్షించడానికి అగర్తల నుంచి కుమార్ఘాట్‌కు వెళ్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రకటించారు. గాయపడ్డవారిని స్థానిక దవాఖానకు తరలించి వైద్య చికిత్స అందిస్తున్నట్టు చెప్పారు. అయితే వీరిలో చాలామంది పరిస్థితి ఆందోళనకరంగా ఉందని సమాచారం.

## చంద్రశేఖర్ ఆజాద్‌పై హత్యాయత్నం..

(మొదటిపేజీ తరువాయి)

దాడికి పాల్పడ్డారు. కారులో వచ్చిన దుండగులు చంద్రశేఖర్ ఆజాద్ లక్ష్యంగా ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. ఈ కాల్పుల్లో ఒక బుల్లెట్ చంద్రశేఖర్ ఆజాద్ శరీరంలోకి దూసుకెళ్లి బయటికి వెళ్లిపోయింది. దాంతో తీవ్ర గాయమై రక్తస్రావం జరిగింది. ఆజాద్ వెంట ఉన్నవాళ్లు ఆయనను వెంటనే సహరాన్పూర్లోని సీహెచ్సీకి తరలించారు. ప్రస్తుతం ఆజాద్ ఆరోగ్యం నిలకడగానే ఉందని, ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రజల్లోకి.. భవిష్యత్‌కు గ్యారెంటీ

(మొదటిపేజీ తరువాయి)

తీసుకున్నారు. ఇటీవల జీడీ నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిగా వీఎం థామస్, పూతలపట్టుకు కలికిరి మురళీ మోహన్‌ను నియమించారు. వర్గ పోరు ఉన్న స్థానాలపై చంద్రబాబు ఫోకస్ పెట్టారు. గోపాలపురం నియోజవకర్గంలో పార్టీ నేతల మధ్య విభేదాలకు ముగింపు పలకనున్నారు. గోపాలపురం ఇంచార్జ్ వెంకటరాజు, పార్టీ నేత బాపిరాజులను వచ్చి కలవమని పిలుపిచ్చారు. మరోవైపు పార్టీలో చేరికలపైనా దృష్టి పెట్టారు. కాగా గురువారం శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సివి నాయుడు టీడీపీలో చేరనున్నారు

# ఉమ్మడి పౌరస్మృతిపై అఖిలపక్షం

### అన్ని మతాల ప్రతినిధులతో సమావేశం

### ఆమ్ ఆద్మీ పార్టీ సూచన



న్యూఢిల్లీ, జూన్ 28 : ఉమ్మడి పౌరస్మృతి గురించి ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తావించగా ఇప్పుడీ అంశం హాట్ టాపిక్‌గా మారింది. ఉమ్మడి పౌరస్మృతిని ముందుగా హిందువులకు వర్తింప చేయాలని విపక్షాలు పట్టుబట్టగా తాజాగా ఈ వ్యవహారంపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పందించింది. యూసీసీ అమలు చేసే ముందు అన్ని మతాల ప్రతినిధులు, రాజకీయ పార్టీలతో విస్తృతంగా చర్చించాలని ఆ పార్టీ స్పష్టం చేసింది. తాము యూసీసీకి మద్దతిస్తామని, అయితే దీనిపై ఏకాభిప్రాయం అవసరమని ఆప్ కార్యదర్శి సందీప్ పాఠక్ తేల్చిచెప్పారు. ఉమ్మడి పౌరస్మృతి ఉండాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 కూడా నిర్దేశిస్తోరదని అన్నారు. ఎన్నికలు ముంచుకొచ్చిన ప్రతిసారీ ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ, కేంద్ర ప్రభుత్వం సున్నితమైన, వివాదాస్పద అంశాలను తెరపైకి తెస్తాయని పాఠక్ పేర్కొన్నారు. యూసీసీ అమలు పట్ల కానీ, పరిస్థితిని చక్కదిద్దడం పట్ల కానీ కాషాయ పార్టీకి ఎలాంటి ఆసక్తి లేదని ఆప్ నేత మండిపడ్డారు. గందరగోళ వాతావరణం సృష్టించి సమాజంలో చీలిక తేవడం ద్వారా ఎన్నికల్లో పోరాడవచ్చనే ఆరాటమే బీజేపీలో కనిపిస్తుందని దుయ్యబట్టారు. ఈ తొమ్మిదేండ్లలో ప్రధాని నరేంద్ర మోదీ ఏమైనా పనులు చేసి ఉంటే ఎన్నికల్లో అది కాషాయ పార్టీకి కలిసివచ్చేదని, కానీ ఆయన ఏ పనీ చేయనందునే యూసీసీ ఊతంతో ఎన్నికల్లో గట్టెక్కాలని మోదీ ప్రయత్నిస్తున్నారని అన్నారు.

## సీఎంకు తెలుగు నేర్పిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

వల్ల ఈ యాత్రకు తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చిన ఆయన.. బుధవారం సాయంత్రం భీమవరం నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలతో సమావే శం అయ్యారు. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో అమ్మఒడి నిధుల విడుదల సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన విమర్శలపై ఎదురుదాడికి దిగారు పవన్ కల్యాణ్. జగన్‌కు వారాహికి, వరాహికి తేడా తెలియదని ఎద్దేవా చేశారు. అక్షరాలను సరిగ్గా నేర్చుకోకపోతే ఇలాంటి పరిస్థితే తలెత్తుతుందని చురకలు అంటించారు. నేను ఊగిపోతూ మాట్లాడుతుంటానని వైఎస్ జగన్ బాధపడుతున్నాడని, రేపటి నుంచి తన హావభావాలను మార్చుకుంటానని పవన్ చెప్పుకొచ్చారు. తాను కూడా జగన్‌లా మాట్లాడతానంటూ ఇమిటేట్ చేసి చూపించారు. రేపటి నుంచి దయచేసి ఇలా ఇలా ఇలా మాట్లాడతాను అంటూ జగన్ చెయ్యి పైకెత్తి మాట్లాడే విధంగా చేసి చూపించారు. ముఖ్యమంత్రి గారికి ఇది ఓకేనా.. అంటూ ప్రశ్నించారు. గతంలో తాను చెప్పులు చూపించడానికి అనేక కారణాలు ఉన్నాయని సమర్థించుకున్నారు. తాము భయపడే కొద్దీ వైసీపీ నాయకులు భయపెట్టిస్తూనే ఉంటారని పవన్ అన్నారు. ఖద్దరు వేసుకున్నంత మాత్రాన పొలిటీషియన్ కాలేదని, తనలాగా సాదా సీదా దుస్తులతోనూ రాజకీయాలు చేయొచ్చని వైసీపీ నాయకులను ఉద్దేశించి చెప్పారు. వేసుకున్న దుస్తులు రాజకీయాలను నిర్దేశించలేవని వ్యాఖ్యానించారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వైఎస్ఆర్సీపీ జెండా ఎగరకూడదంటూ పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇలా తాను కోరుకోవడానికి గల కారణాలను ఈ నెల 30వ తేదీ నాటి సభలో వివరిస్తానని పేర్కొన్నారు. ప్రశాంతమైన గోదావరి జిల్లాల్లో అశాంతికి వైసీపీ నాయకులు కారణమౌతున్నారని అన్నారు. ఇకపై మనం బాగుండాలంటే వైసీపీ పోవాలి.. జనం బాగుండాలంటే జగన్ పోవాలి అనే నినాదంతో పని చేద్దామని పవన్ కల్యాణ్ సూచించారు. వైసీపీ ఓటమి కోసం తన వద్ద మాస్టర్ప్లాన్ ఉందని, దాన్ని 30వ తేదీ నాటి సభలో వెల్లడిస్తానని అన్నారు. 2024లో వచ్చే ఎన్నికలే వైసీపీకి చివరి ఎన్నికలు కావాలని తాను బలంగా కోరుకుంటోన్నాని చెప్పారు.

## పేదల పక్షాన నిలిచే సీఎం జగన్ జోలికి వస్తే.. పెత్తాందార్ల సంగతి తేలుస్తాం..



కృష్ణా , జూన్ 28 (మనం న్యూస్): పేదల పక్షాన కష్ట పడే సీఎం వైఎస్ జగన్ జోలికి వచ్చే పెత్తాందార్ల సంగతి తేలుస్తాం అంటూ వార్నింగ్ ఇచ్చారు మంత్రి జోగి రమేష్.. కృష్ణా జిల్లా పామర్రులో 4వ విడత కృష్ణా జిల్లా స్థాయి అమ్మ ఒడి నగదు బదిలీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కృష్ణా జిల్లాలో లక్షా 29 వేల 533 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలో 168.33 కోట్లు జమ చేసినట్టు వెల్లడించారు.. పాదయాత్రలో ప్రజల కష్టాలు, బాధలు మనస్సు పెట్టి కళ్లారా చూసిన జగన్ మోహన్ రెడ్డి.. సీఎంగా వాటిని పరిష్కరిస్తున్నాడని తెలిపారు.. రోడ్ల వెంబడ తిరిగే చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్.. మనస్సున్న జగన్ మోహన్ రెడ్డిని ఓడిస్తామని పిచ్చి వాగుడు వాగుతున్నారు. 14 ఏళ్లు సీఎంగా పని చేసిన, ప్రజల కష్టాలను పరిష్కరించలేని దౌర్భాగ్యుడు చంద్రబాబు అంటూ ఫైర్ అయ్యారు. ఇక, పేదల పక్షాన కష్ట పడే జగన్ జోలికి వచ్చే పెత్తాందార్ల సంగతి తేలుస్తాం అని వార్నింగ్ ఇచ్చారు మంత్రి జోగి రమేష్.. పెత్తాందార్ల కోటలు బద్దలు కొట్టే సత్తా పేద ప్రజలకు ఉందన్న ఆయన.. ప్రజల మద్దతుతో 20 ఏళ్ల పాటు సీఎంగా జగన్ ఉంటారనడం శిలా శాసనంగా పేర్కొన్నారు. పెత్తాందార్ల పిల్లలు విదేశాలకు వెళ్లి ఇంగ్లీష్ మీడియం చదువుకోవచ్చు.. కానీ, పేద వర్గాల పిల్లలు ఇంగ్లీష్ మీడియం చదువును అడ్డుకునేలా కుట్ర చేస్తున్నారని దుయ్యబట్టారు. పని చేసే జగనన్న ప్రభుత్వంలోనే ప్రజలకు కావాల్సినవన్నీ జరుగుతాయి.. సీఎం జగన్మోహన్ రెడ్డి మనస్సు పెట్టి రాష్ట్ర అభివృద్ధి చేస్తున్నారు.. గత ప్రభుత్వాలు త్రీడీ, రాజమౌళి సెట్టింగ్లకే పరిమితం అని ఆరోపణలు గుప్పించారు మంత్రి జోగి రమేష్. మరోవైపు.. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చిన మహానుభావుడు సీఎం జగన్ మోహన్ రెడ్డి అని ప్రశంసలు కురిపించారు ఎమ్మెల్యే అనిల్ కుమార్.. కార్పోరేట్ విద్యా వ్యవస్థను తలదన్నే రీతిలో.. ప్రభుత్వ పాఠశాలలు తయారు చేశారని.. రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డ సంక్షేమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు అనిల్ కుమార్.. ఇక, ప్రజలకు మేలు చేయడంలో తగ్గేదేలే అన్నట్లు సీఎం జగన్ మోహన్ రెడ్డి కృషి ఉందంటూ కొనియాడారు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు.. సచివాలయల వ్యవస్థపై ప్రతి పక్షాల విష ప్రచారం చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నమ్మకాన్ని పొందిన సీఎం జగన్ .. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డిని, వైసీపీ ఎమ్మెల్యేలను ప్రజలు మళ్లీ మళ్లీ దీవించాలని విజ్ఞప్తి చేశారు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు.

# రాయలసీమ సాగునీటి వ్యవస్థపై స్వతంత్ర సంస్థతో సమీక్ష చేపట్టాలి

- రాయలసీమ సాగునీటి వ్యవస్థపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- వాస్తవ పరిస్థితులపై సమగ్ర సమాచారంతో రాయలసీమ సాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టాలి
- ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి



తిరుపతి, జూన్ 28, మనం న్యూస్: రాయలసీమ సాగునీటి వ్యవస్థ వాస్తవ పరిస్థితి, అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రాధాన్యత కార్యాచరణ కొరకు స్వతంత్ర సంస్థతో సమీక్ష చేపట్టి శ్వేతపత్రం విడుదల చేయాలనీ, సాగునీటి మౌళిక వసతుల అభివృద్ధికి కార్యాచరణ చేప ట్టాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేసారు. బుధవారం నంద్యాల రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సాగునీటి వ్యవస్థపై ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ఆయన విడుదల చేసారు. ఈ సందర్భంగా దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్దే లక్ష్యంగా మీరు అధికారంలోకి వచ్చారు, ఆంధ్ర ప్రదేశ్‌లోని వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమ అభివృద్ధికి కీలకమైన సాగునీటి రంగంపై అనేక సందర్భాలలో అధికా రులతో చర్చలు జరిపి, సాగునీటి రంగ అభివృద్ధికి ప్రాధాన్యతలు ప్రకటించారని ఆయన గుర్తు చేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2022 – 23 వ నీటి సంవత్సరం తుంగభద్ర, కృష్ణా నదుల పరవళ్ళతో పునీతమైందనీ, రాయలసీమ గుండా తుంగభద్ర, కృష్ణా జలాలు ఎన్నడు లేనంతగా ఈ నీటి సంవ త్సరం నిరంతరం ప్రవహించడమేగాక రావాల్సిన నీటి కంటే అధికంగా నీరు వచ్చినప్పటికీ, రాయ లసీమ సాగునీటి ప్రాజెక్టుల నిర్దేశిత ఆయకట్టులో సగానికి కూడా నీరందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంలో రాయలసీమ సాగునీటి వాస్తవ పరిస్థితి మీ దృష్టికి తీసుకొని రావడంలో జరిగిన సమాచార లోపం వలన రాయలసీమ సాగునీటి మౌళిక వసతుల అభివృద్ధికి సరైన నిర్ణయాలు జరగడంలేదని రాయలసీమ సమాజం భావిస్తున్నదని ఆయన తెలిపారు. సాగునీటి లభ్యతకు అత్యంత అనుకూలమైన పై సంవత్స రంలో రాయలసీమ సాగునీటి దుస్థితి పై సాగునీటి సాధన సమితి తయారు చేసిన అస్తవ్యస్తంగా రాయలసీమ సాగునీటి వ్యవస్థ నివేదికను ముఖ్య మంత్రి గారికి పంపామని ఆయన తెలిపారు. రాయలసీమ సాగునీటి మౌళిక వసతులు అనగా ప్రాజెక్టుల వారిగా ఏ సంవత్సరం నిర్మాణం మొదలు పెట్టారు, నిర్మాణాలు పూర్తి చేసారు, నీటి కేటాయింపులు, నిర్దేశిత ఆయకట్టు, ఆయకట్టు అభి వృద్ధి, ప్రస్తుతం సాగు అవుతున్న ఆయకట్టు తదితర అంశాలపై స్వంతంత్ర సంస్థతో నివేదిక రూపొం దించాలని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసారు. రాయలసీమ సాగునీటి మౌళిక వసతులపై ఉమ్మడి మద్రాసు నుండి ఆంధ్రరాష్ట్రం (1953) ఏర్పడిన నాటి పరిస్తితి, విశాలాంధ్ర ఏర్పడిన (1956) నాటి పరిస్తితి, తెలంగాణ రాష్ట్రం విడిపోయిన (2014) నాటి పరిస్తితి తో పాటు నేటి పరిస్తితి (2023) పై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన కోరారు. దీని ద్వారా అయినా రాయలసీమ సాగునీటి వ్యవస్థపై సరైన సమాచారం ముఖ్యమంత్రి గారికి అందుబాటులోనికి వస్తుందని, జగన్ మోహన్ రెడ్డి ఆశయాల ప్రకారం రాయలసీమ సాగునీటి వ్యవస్థ అభివృద్ధికి ప్రాధాన్యతతో నిర్ణయాలు తీసుకుంటారని భావిస్తున్నామని దశరథరామిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## పాము కాటుతో విద్యార్థికి అస్వస్థత



మదనపల్లి క్రైమ్, జూన్ 28, మనం న్యూస్: ఓ విద్యార్థి ని పాము కాటు వేయడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఈ సంఘ టన మంగళవారం రాత్రి ములకలచెరువు మండలంలో చోటు చేసుకుంది. విద్యార్థి తల్లిదండ్రులు కథనం మేరకు.... ములకలచెరువు మండలం సోంపల్లికి చెందిన బాబాఫక్రుద్దీన్ కుమారుడు ఎస్.ఉస్మాన్ ఖాన్ (13) ఏడవ తరగతి చదువు తున్నాడు. రాత్రి వీధిలోని అంగిడికి వెళ్లి పెన్సిల్ కొనుక్కొని తిరిగి ఇంటికి వస్తుండగా దారిలో పాము కాటేసింది. దీంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన తల్లి దండ్రులు కుమారున్ని వెంటనే ములకలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం డాక్టర్ల సలహా మేరకు అక్కడి నుంచి మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలిం చారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి మెరుగైన వైద్య చికిత్స అందించడంతో కోలు కుటంటున్నట్లు కుటుంబికులు తెలిపారు

## ఆల్ ఇండియా ఆర్బీఐ జిల్లా స్థాయి పోటీలలో మండల విద్యార్థులు



రామసముద్రం, జూన్ 28, మనం న్యూస్: బుధవారం జరిగిన జిల్లా స్థాయిలో జరిగిన ఆర్బీఐ క్విజ్ పోటీలలో రామసముద్రం ఉన్నత పాఠశాల విద్యార్థులు 9వ తరగతి సి కావ్య మరియు 10వ తరగతి ఈ శైలజ వీరిద్దరు జిల్లా స్థాయిలో పోటీ పడడం జరిగింది. జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో అందరికీ ఆర్బీసీ పార్టీస్పెంట్ సర్టిఫికెట్ తో పాటు మెడల్ కూడా బహుకరించడం జరిగింది. ఈ పోటీలో 60 మంది విద్యార్థులు మరియు 30 మండలాల నుండి వచ్చి పాల్గొనడం జరిగింది.ఎస్బీఐ చీఫ్ మేనేజర్ వీరందరికీ పోటీలు నిర్వహించి పత్రాలను మరియు జామెట్రీ బాక్సులు కూడా బహుక రించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ టీచర్ నారాయణ స్వామి,విద్యార్థులు రాయచోటి డైట్ కాలేజీ నందు పాల్గొనడం జరిగింది.

## కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్యాయత్నం

- విషమించిన పరిస్థితి



మదనపల్లి క్రైమ్, జూన్ 28, మనం న్యూస్ : కుటుంబ కలహాలతో ఓ యువకుడు విషం తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డ సంఘటన పీటీఎం మండలంలో మంగళవారం రాత్రి చోటు చేసు కుంది. బాధితుని కుటుంబీకులు, పీటీఎం పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి.. మండలంలోని తుమ్మరకుంట పంచాయ తీ, సామాడపల్లికి చెందిన నాగరాజ రెడ్డి కొడుకు సుధాకర్ రెడ్డి(30) ఇంట్లో గొడవపడి తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. జీవితం పై విరక్తి చెంది టమోటా చెట్లకు కొట్టడానికి తెచ్చి ఉంచిన పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన తల్లి దండ్రులు వెంటనే బాధితున్ని బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అతని పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పడంతో మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ పరిస్థితి విషమంగా ఉందని బెంగళూరు లకు తీసుకుని వెళ్లారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



పూతలపట్టు, జూన్ 28, మనం న్యూస్ : పూతలపట్టు ఉన్నత పాఠశాలలో పనిచేసిన హెచ్ఎం దామోదర్ నాయుడు, ఉపాధ్యా యులు సురేష్ రెడ్డి, మాధవి, గౌరీ, బుజ్జి, రమ, జూనియర్ అసిస్టెంట్ వసుంధర వీరికి బుధవారం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిఇఒ విజ యేంద్ర రావు మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సేవలు మరుగు రానివని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు, ఐరాల, చిత్తూరు, గుడిపాల విద్యాశాఖ అధికారులు కృష్ణారెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, మోహన్ గణపతి, ఎంపీడీవో గౌరీ, పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్ , మాజీ ఎంఈఓ సుబ్రహ్మణ్యం, సర్పంచ్ మాస్లామని, ఉప సర్పంచ్ లోకనాథ్ రెడ్డి, మాజీ బిల్డింగ్ చైర్మన్ రామ్మూర్తి రెడ్డి, ఉపాధ్యాయులు విశ్వనాథరెడ్డి, మోహన్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపా ధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బీసీ పోరుబాట కార్యక్రమం



కుప్పం, జూన్ 28, మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బీసీల పోరుబాట కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుశీచిటిగా వక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు వి యశీ .పాండు రంగప్ప కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు 28-06-2023 బుధవారం ఉదయం తెలుగుదేశం పార్టీ వక్కలిగా సంఘం నాయ కులతో జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సమావే శం ఏర్పాటు చేశారు ముఖ్యంగా ఈ సమావేశంలో నియోజకవర్గంలోని వక్కలిగా కులస్తులందరూ ఏకతాటిపై వచ్చి రాబోవు ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు గారిని లక్ష ఓట్ల పైన భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం మా అందరి పై ఉందని ఈ సమావేశంలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ఈ రాష్ట్రం బాగుపడు తుందని తెలుగుదేశం పార్టీతోనే బీసీ కులస్తులందరికీ న్యాయం జరుగు తుందని ముఖ్యంగా మహానాడులో మేనిఫెస్టో తెలుగుదేశం పార్టీతోనే భవిష్యత్ గ్యారెంటీ దీన్ని ప్రజలకి తెలిపాల్సిన బాధ్యత మన అందరి పైనున్నదని ముఖ్యంగా బీసీలకు రక్షణ చట్టం కల్పించడానికి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని బీసీల కోసం తెలుగుదేశం పార్టీ ఆనా టి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 20% రిజర్వేషన్ కల్పిస్తే మన చంద్రబాబు నాయుడు 20% నుండి 34 శాతం పెంచి బీసీలకు పెద్ద పీఠం వేశారు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 34 శాతం నుండి పొదిశాతం తగ్గించి 24 శాతానికి తగ్గించినారు దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా 16,700 మంది బీసీలు రాజ్యాధికారం కోల్పోయారు అందువల్ల బీసీలు అందరూ ఏకమై తెలుగుదేశం పార్టీని అధికారం తీసుకురావడం కోసం ఎల్లవేళలా శ్రమించాలని భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రతి ఇంటింటికీ తెలియజేయాలని తెలిపారు ఈ కార్యక్రమానికి వెంకటాచలం మాజీ వైస్ ఎంపీపీ హేమాశీ బార్ గౌడ్ క్లస్టర్ ఇంచార్జ్ బాలచంద్ర యూనిట్ ఇంచార్జ్ గోపాల్ సర్పంచ్ ఎం రామచంద్రప్ప బూత్ కన్వీనర్ భాస్కర్ బూత్ కన్వీనర్ రామచంద్రప్ప మాజీ డైరెక్టర్ కేఎం. సుబ్బరామరాజు వక్కలిగా సంఘం అధ్యక్షులు సీనియర్ నాయకులురంగప్ప గౌడ్,కృష్ణమూర్తి, టి రవిచంద్ర, ఎస్ విజయ్ కుమార్, కృష్ణమూర్తి, ఎన్ రామకృష్ణ టిడిపి పంచాయతీ అధ్యక్షులు మునే గౌడ్ సి అశోక్ కుమార్ బి తిమ్మయ్య గౌడ్ మాజీ ఎంపీపీ అస్వత్రామప్ప మాజీ ఎంపీపీ మడకశిర బండి రమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు



- ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమాళ్ళ సుబ్బరాయుడు తీవ్ర విమర్శ

తిరుపతి, జూన్ 28, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ చిత్తూరు జిల్లా సమావేశం చిత్తూరు గుర్రప్ప నాయుడు పార్కులో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జోరుపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్రలో మున్సిపల్ పారిశుద్ధ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఇంజనీరింగ్ కార్మికులను ఉద్దేశించి నేను అధికా రంలోకి వస్తే పారిశుద్ధ కాంట్రాక్ట్ కార్మికులను, ఔట్సోర్సింగ్ కార్మికులను, ఇంజనీరింగ్ కార్మికులను పర్మనెంట్ చేస్తానని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను, ఇంజనీరింగ్ కార్మికులను పర్మనెంట్ చేయడంలో ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని తీవ్రంగా విమ ర్శించారు. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతు నగరాన్ని ,పట్నాన్ని పరిశు భ్రంగా ఉంచుతూ ప్రజా ఆరోగ్యాన్ని పరిరక్షిస్తున్న పారిశుద్ధ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ఇటు ప్రభుత్వం అటు సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడం శోచనీయమన్నారు చిత్తూ రు నగరపాలక సంస్థ విభాగంలో పని చేస్తున్న కార్మికులకు యూనిఫారం, చెప్పులు, పనిముట్లు ,గుర్తింపు కార్డులు, మంజూరు చేయడంలో అధికా రులు కాలయాపన చేయడం తగదన్నారు. చిత్తూరు నగరపాలక సంస్థలో ఔట్సోర్సింగ్ కార్మికులకు వ్యత్యాసం జీతం చెల్లించడం రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా చెల్లించడం సబబు కాదని ఎద్దేవా చేశారు. చిత్తూరు నగరపాలక సంస్థకు ఐఏఎస్ హోదా కలిగిన అధికారిని కమిషనర్ గా నియమించాలని, కార్పొరేషన్‌కు తగ్గట్టు అన్ని విభాగాల్లో అధికారులను, శాఖలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పర్మినెంట్ కార్మికులకు జి పి ఎఫ్ అకౌంట్ ను ఓపెన్ చేయాలని, సరెండర్ లీవ్ ఎన్ కే సిమెంట్ చెల్లించాలని, మరణించిన మరణించిన కార్మికుల కుటుంబంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు సమా వేశంలో చిత్తూరు జిల్లా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ నాగ రాజు, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్ .శ్రీరాములు, ఏఐటీ యూసీ చిత్తూరు జిల్లా కార్యదర్శి టి.కోదండయ్య, నాయకులు గోపీనాథ్, మణి, దాసరి చంద్ర ,రఘు, చిత్తూరు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూని యన్ నాయకులు వాసు, జయశంకర్, సురేష్, వినాయక, ఈశ్వర, నగిరి మున్సిపాలిటీ నుండి మురళి, పలమనేరు నుండి వెంకటరామయ్య, సురేష్ పుంగనూరు నుండి రెడ్డి ప్రకాష్, నారాయణ , సుకన్య, చిత్ర తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందితో సమావేశమైన నూతన ఎంపీడీవో



రామసముద్రం, జూన్ 28, మనం న్యూస్: రామసముద్రం మండ ల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో నారాయణస్వామి సచివాలయ సిబ్బందితో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.అమ్మ ఒడి ఈకేవైసీ, వైయస్సార్ బీమా,అన్ని సంక్షేమ పథకాలకు సంబంధించి వివరణ కోరారు.ప్రస్తుతం జూలై 1వ తేదీ నుంచి ప్రారంభం కాబోయే జగనన్న సురక్ష కార్యక్రమం పై సమీక్ష నిర్వహించి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు.ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయంలో దాదాపు వెల్ఫేర్ అసిస్టెంట్ కి సంబంధించి ఉంటాయని వాటన్నింటిని సకాలంలో వాటికి ఇచ్చిన గడువులో పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## సివిల్ రైట్స్ డే చట్టాలపై అవగాహన



రామసముద్రం, జూన్ 28, మనం న్యూస్: మండలంలోని పెద్దకురప్పల్లి పంచాయితీ లో సివిల్ రైట్స్ డే సందర్భంగా చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామసముద్రం ఎస్సై మాట్లాడుతూ చట్టా లపై అవగాహన ప్రతి ఒక్కరు కలిగుండాలని అన్నారు. అలాగే ప్రజల నివాస ప్రాంతాలలో ఏదైనా అవాంఛనీయ సంఘటనలు గాను, చట్టాన్ని ధిక్కరించి ఎవరైనా ప్రజలను ఇబ్బంది పడితే వెంటనే పోలీసువారికి తెలియచేస్తే సకాలంలో సంఘటన స్థలానికి చేరుకొని తగిన చర్యలు తీసుకొంటామని ఎస్సై అన్నా రు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్,ఆర్ ఐ, కార్యదర్శి, సచివాలయ సిబ్బంది,ప్రజలు పాల్గొడం జరిగింది.

## జూలై 3న తిరుమల పెద్దజీయర్‌స్వామి చాతుర్మాస దీక్ష

తిరుమల, జూన్ 28, మనం న్యూస్: జూలై 3వ తేదీ తిరు మల పెద్దజీయర్స్వామి నేతృత్వంలో చాతుర్మాస దీక్ష సంకల్పం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. హైందవ సనాతన వైదిక ధర్మంలో ఈ చాతుర్మాస దీక్షలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. శ్రావణ, భాద్రపద, ఆశ్వయుజ, కార్తీక పవిత్ర మాసాల లో ఆచార్య పురుషులు స్నాన, జప, హోమ, వ్రత, దానాదు లను లోక కల్యాణార్థం నిర్వహించడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో రామానుజాచార్యులవారి వంశపారంపర్య ఆచారం లో భాగంగా వ్యాస పూర్ణిమ మరునాడు నుండి ఈ చాతుర్మాస దీక్ష సంక ల్పాన్ని చేయడం విశేషమైనదిగా భావిస్తారు. ఈ సందర్భంగా తిరుమల క్షేత్ర సాంప్రదాయాన్ని పాటిస్తూ ముందుగా పెద్ద జీయంగారు తిరుమల బేడి ఆంజనేయ స్వామివారి ఆలయం పక్కన ఉన్న జీయంగారి మఠం నుండి చిన్నజీయంగారు మరి యు శిష్య బృందంతో కూడి ముందుగా వరాహస్వామి ఆల యాన్ని, స్వామి పుష్కరిణిని సందర్శించి అనంతరం శ్రీవారి ఆలయానికి విచ్చేస్తారు. శ్రీవారి ఆలయ మహాద్వారం చెంత టీటీడీ ఈఓ ఇతర ఆలయ అధికారులతో కలిసి మర్యాద పూర్వకంగా వారిని ఆహ్వానిస్తారు. జీయంగార్లు శ్రీవారిని దర్శిం చుకున్న తరువాత రంగనాయకుల మండపంలో తిరుమల పెద్దజీయంగారికి మేల్చాట్ వస్త్రాన్ని, చిన్నజీయం గారికి నూలు చాటు వస్త్రాన్ని బహూకరిస్తారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికార ప్రముఖులు పాల్గొంటారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



కుప్పం, జూన్ 28, మనం న్యూస్: కుప్పం మండలము సంబంధించి చెక్కునత్తం గ్రామంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ కార్యకర్త వై.వెంకటేష్ మృతికి నివాళలర్పించి తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తరుపున దహన సంస్కారాలకు పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన తెలుగు దేశం పార్టీ నాయకులు ఈ కార్య క్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సతెంద్ర శేఖర్ , తెలు గు యువత నాయకులు చెక్కునత్తం మణి, ఎ సంతోష్, మురళి, బాలు, సుబ్బు, మంజు, గిరి, కనకరాజ్, బీరప్ప, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు

## నిత్య అన్నదానానికి రూ. 1,00,116 విరాళం



కాణిపాకం, జూన్ 28, మనం న్యూస్: శ్రీ స్వామివారి దేవస్థానం నిత్య అన్నదానానికి విరాళం -1,00,116/- రూపాయలు, (చెక్కు) దాత - శ్రీ వెంకటపతి రావు గారు, విశాఖపట్నం వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, తదితరులు ఉన్నారు.

# ఎస్ఐ కృష్ణయ్యను సస్పెండ్ చేయాలంటూ దళిత నేతలు ధర్నా

రామకుప్పం, జూన్ 28, మనం న్యూస్ : రామకుప్పం మండలం ఉన్సీగానిపల్లి మాజీ సర్పంచ్ మహాదేవి ఈమె భర్త జిల్లా టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి జయశంకర్ లను కులం పేరుతొ దూశించి అనుచిత వ్యాఖ్యలు చేశారాని బుధవారం ఎస్.ఐ ని సస్పెండ్ చేయాలంటూ నియోజక వర్గం దళిత నేతలు రామకుప్పం పోలీస్టేషన్ ఎదురుగా ధర్నా నిర్వహించారు. ఈ సమావేశంలో రామకుప్పం మండల టిడిపి అధ్యక్షడు ఏ. ఆనందరెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షడు మునస్వామీ జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శి కృష్ణానాయక్, కుప్పం మాజీ జడ్పిటిసి రాజకుమార్, పట్రా నారాయణ మాట్లాడతూ ఉన్సిగానిపల్లె మాజీ సర్పంచ్ మహా దేవి, ఆమె భర్త టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి జయశంకర్ లను కులం పేరుతో దూషిస్తూ, అసభ్యపదజాలంతో తిడుతూ,ఎన్ కౌంటర్ చేస్తానని బెదిరించినందుకు ఆయన్ను వెంటనే సస్పెండ్, చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. ఉన్సీగానిపల్లిలో వైసిపి నేతలపై మాజీ సర్పంచ్ మహాదేవి జయశంకర్ రామకుప్పం పోలీ స్టేషన్లో పిర్యాదు చేసినా పట్టించు కోలేదును అతనుపై కుప్పం కోర్టు న్యాయ మూర్తికి పిర్యాదు చేసి నందుకు జడ్జి పిలిపించి మందలిం చినందుకు కోర్టు ఆవరణంలోనే మహాదేవి జయశంకర్ లను కులం పేరుతో దూశించి ఎంకౌంటర్ చేస్తానని బెదిరించారని ఎస్. ఐ కృష్ణయ్యని సస్పెండ్ చేసి ఎస్టీ ఎస్సీ అట్రాసిటి కేసునమోదు చేయాలని పిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు పోలీసు అధికారిగా ఉండి దళితులు ప్సీ టీడీపీ నేతలు పై ఇలాగ ప్రవర్తించమని ఏ రాజ్యాంగంలో రాశారని పోలీసులను ప్రశ్నించారు మండలంలో ఎందరో కేసులు ఇస్తే నమోదు చేయకుండా వారిపై అనుచితవ్యాఖ్యలు చేసి అవమాన పరచడం జరిగిందన్నారు. మండలంలో కర్ణాటక మద్యం ఏరులై పారు తుంది ఎన్నో మాపియాలు జరిగినా మామూళ్లు తీసుకొని పట్టించు కోవడంలేదు బి. ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగన్ని అనుసరిస్తున్నారా లేక వై. ఎస్సార్ పార్టీ విధానాలతో విధులు నిర్వహి స్తారన్నారు. అందరికి సమానంగా న్యాయం చేయాల్సింది వై. ఎస్సార్ పార్టీ చెప్పే విదంగా విధులు నిర్వహిస్తున్నారు పోలీస్టేషన్ కి వై. ఎస్సార్ జండా కట్టుకొని పార్టీ ఆపీసు అని బోర్డు ఏర్పాటు చేస్తే మేము పోలీస్టేషన్ కి మేము రమన్నారు కుప్పం పరిధిలోని పోలీసు అధికార్లు ఎస్. ఐ పై చర్య తీసుకోని సస్పెండ్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేస్తే ఇంతలో సద్దుమనుగుతుంది. లేనిపక్షంలో దళిత నేతలు టి. డి. పి నేతలు జిల్లా వరకు ఆపై రాష్ట్ర రాజదానివరికి ధర్నాలు చేస్తామని హేచ్చ రించారు ఈ కార్యక్రమంలో సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పట్రా నారాయణ, మాజీ ఎంపీపీ మాజీ వైస్ ఎంపీపీ చిన్నికృష్ణ, తెలుగు



యువత అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విశ్వనాథ్ వెంకటాచలం లు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో దళితనేతలు మునస్వామీ రాజ్ కుమార్ కన్నన్ మహాదేవి జయశంకర్, కామరాజ్ నాయక్ రావినాయక్ కృష్ణానాయక్, నవీన్, టిడిపి నేతలు ఏ. ఆనందరెడ్డి డాక్టర్ సురేష్ సత్యేం ద్ర గోపినాథ్ చౌడప్ప మంజునాథ్, రపి, సలాం ఆదిల్ సత్య గజేంద్ర మనోహర్ విజయ్, నరసింహుల్లు, బాలు, నియోజకవర్గం దళితనేతలు మహిళలు పాల్గొన్నారు

## ఘనంగా ఊరి గంగమ్మ జాతర



కుప్పం, జూన్ 28, మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని డీకేపల్లి ఎస్టి కాలనీలోని ఊరి గంగమ్మ జాతర సంద ర్భంగా ప్రతిరోజు అమ్మవారికి వివిధ పుష్పాలతో అలంకరించి పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగం గా బుదవారం మధ్యాహ్నం రేషన్ డీలర్ ప్రభాకర్ ఆధ్వ ర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు ఎమోర్సీఎస్ మురుగేష్ తెలిపారు. అదే విధంగా ఈరోజు రాత్రి అమ్మవారి అగ్నిగుండ ప్రవేశము నయండి లాంటి సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతుందని ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

- శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకుందాం
- త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పండుగను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా గట్టి భద్రతా చర్యలు



తిరుపతి, జూన్ 28, మనం న్యూస్: ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావించే బక్రీద్ పండుగ పర్వదినం సందర్భంగా అల్లా అనుగ్రహం ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని వారి జీవితం సుఖశాంతులతో ఆనందంగా గడపాలని ఆశిస్తున్నా నని జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్. ఆకాం క్షించారు. బక్రీద్ పండుగ మరియు తొలి ఏకాదశి పండుగ పర్వదినాలను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ. పి.పరమేశ్వర రెడ్డీ, ఐపీఎస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ తిరుపతి ఒక శాంతి నిలయం ఇక్కడ అన్నీ మతాలు ఒక్కటే ఒకరి మనో భావాలను ఒకరు గౌరవించుకుంటూ సంతో షంగా ప్రశాంతమైన వాతా వరణంలో పండుగలు జరుపుకో వాలని కోరారు. అందరూ ఐక మత్యంతో ఎటువంటి అవాంచ నీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా శాంతియుతంగా మిత్ర భావంతో ప్రేమను పంచు కుంటూ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తం గా ఉన్న అన్ని ప్రార్ధన మందిరాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని శాంతిభద్రతలకు విగాథం కలగకుండా నోడల్ అధికారిగా తిరుపతి శాంతి భద్రతల అడిషనల్ ఎస్పి కులశేఖర్ వారిని నియమించి అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రార్ధన మందిరాలు మసీదుల కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడి భద్రతా పరమైన అంశాలపై అదికారులు చర్చించారు. 24 గంటలు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని ప్రత్యేకంగా సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపుల పై జిల్లా పోలీస్ శాఖ గట్టి నిఘా ఉంచిందని ఆకతాయి చేష్టలతో సోషల్ మీడియాలో వదంతులను ఉద్దేశపూర్వకంగా సృష్టిస్తే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సర్వ మతాల సమ్మేళన మైన భారతావనిలో తిరుపతి నగరం ఒక ఆధ్యాత్మిక నగరం ఇక్కడ ఇలాంటి అల జడులకు తావు లేదు మనం బాగుంటే మన చుట్టూ అందరూ బాగుంటారు భిన్న భావాలు మన చుట్టూ ఉన్నప్పటికీ ఇప్పటి వరకు సోదర భావంతో ఎలాంటి ఘటనలకు తావుఇవ్వ కుండా ప్రశాంతంగా జీవించగలుగు తున్నాము ఇదే స్ఫూర్తిని కొన సాగిస్తారని ఆశిస్తున్నానని తెలిపారు. పార్కింగ్ కొరకు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో తమ వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసి ఇతర వాహనదారులకు ఎలాంటి ఇబ్బందికర వాతావరణం లేకుండా చూడాలని కోరారు. ఏదైనా ఘటన గురించి ముందస్తు చట్టబద్ధమైన సమాచారం ఇస్తే తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామని చట్టాన్ని మీ చేతుల్లోకి తీసు కోవద్దని సూచిం చారు. ముఖ్యంగా ఆలయాలు, ప్రార్ధనా మంది రాలు మరియు బహిరంగ ప్రదేశాల వద్ద ఎలాంటి జీవ హింస చేయరాదన్నారు. ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100, వాట్సాప్ నెం. 80999 99977 +నోడల్ అధికారి 9491361257 నంబర్ కు సమాచారము అందించి ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి, ఐపీఎస్., గారు ఒక ప్రకటనలో వెల్లడించారు.

## కోటమునీశ్వర స్వామి జాతర



కుప్పం, జూన్ 28, మనం న్యూస్: గుడుపల్లి మండలం పెద్దభజనవాడ .. కమ్మ గుట్టపల్లి గ్రామ పరిధిలో నెలకొని ఉన్న కోట మునీశ్వర స్వామి జాతర 28 వ తేది బుధవారం నాడు ప్రారంభించడం జరి గింది. ఈ సందర్భంగా బుధవారం నాడు ఉదయం ఆలయ ధర్మకర్త వెంకటరమణ ఆధ్వర్యంలో ఆలయ నిర్వాహకుల సమక్షంలో పూజారుల బృందం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ధర్మకర్త వెంకటరమణ గారు మాట్లాడు తూ 28 వతేది బుధవారం నుండి అనగా ప్రారంభమైన జాతర 1 వతేది ఆదివారం వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వ హించనునట్లు ఆయన తెలిపారు. జాతర సందర్భంగా చివరి రోజు మునీశ్వర స్వామి గంగమ్మ. వివిధ పుష్పాలతో అలంక రించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకునీ వారి వారి మొక్కలు చెల్లించుకుని. తీర్థప్రసాదాలు భక్తులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# బర్డ్ చరిత్రలో నూతన అధ్యాయం



- జూన్ 30 నుండి జూలై 2వ తేదీ వరకు ఆపరేటివ్ ఆర్థో ప్లాస్టీ సమ్మిట్ పేరుతో లైవ్ సర్జరీలు
- దేశవ్యాప్తంగా 200 మందికి పైగా ఆర్థో డాక్టర్ల హాజరు

తిరుపతి(టీటీడీ), జూన్ 28, మనం న్యూస్: బర్డ్ ఆసుపత్రి చరిత్రలో నూతన అధ్యాయానికి తెర లేవనుంది. జూన్ 30వ తేదీ నుండి జూలై 2వ తేదీ వరకు ఆపరేటివ్ ఆర్థో ప్లాస్టీ సమ్మిట్ పేరుతో లైవ్ సర్జరీలు నిర్వహించే కార్యక్రమం నిర్వహించబోతోంది. టీటీడీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట న్నీ పూర్తి అయ్యాయని ఆసుపత్రి ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లి రెడ్డెప్ప రెడ్డి తెలిపారు. బర్డ్ ఆసుపత్రిలో గత నాలుగేళ్ళుగా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. రోగులకు అత్యాధునిక వైద్య సదు పాయాలు కల్పించి మెరుగైన వైద్యం అందించడానికి కోట్ల రూపాయల ఖర్చుతో ఆధునిక స్కానర్లు, ఎక్స్ రే మిషన్లు, సి టి స్కానర్లు లాంటి అనేక యంత్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. రోగులకు అందు బాటులో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి దాన్ని కూడా ఆధునీకరించారు. బర్డ్ ఆసు పత్రికి వచ్చే రోగులకే కాకుండా బయటి ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్న రోగులకు కూడా తక్కువ ఖర్చుకే సిటి, ఎక్స్ రే, రక్త పరీక్షలు చేసే సదుపాయం అందుబాటులోకి తెచ్చింది. ఆసుపత్రిలో కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నే లా వసతులు కల్పించి పేదలకు ఉచితంగా సర్జరీలు చేస్తూనే, సొమ్ము చెల్లించి సర్జరీ చేయించుకునే శక్తి ఉన్న వారికి తక్కువ ధరకే మోకీలు మార్పిడి, ఇతర ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రి నిర్వహణలో అనేక మార్పులు తీసుకుని వచ్చి ఆన్లైన్, ఫోన్ ఎస్ఎంఎస్ ద్వారా కూడా ఓపి సేవలు పొందే సదు పాయం ఏర్పాటు చేయడం జరిగింది. బర్డ్ వైద్య సేవలకు ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి వైద్య సేవలు మరింత విస్తృతం చేయాలని టీటీడీ నిర్ణయించింది.

### లైవ్ సర్జరీలు ఎందుకంటే...

బర్డ్ ఆసుపత్రిలో ప్రపంచ స్థాయి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. దేశంలోని ప్రముఖ వైద్యులు వచ్చి ఆపరేషన్లు నిర్వహిస్తు న్నారు. ఇక్కడ జరుగుతున్న అరుదైన, క్లిష్టమైన ఆపరేషన్లను ఆసుపత్రి వైద్యులతో పాటు దేశంలోని ఆర్థో వైద్యులు చూసి అవగాహన పెంచుకో వడానికి ఈ సమ్మిట్ ఉపయోగపడుతుంది. మూడు రోజుల పాటు జరిగే ఈ సమ్మిట్ లో దేశంలోని టాప్ 20 ఆర్థో వైద్య నిపుణులు లైవ్ లో సర్జరీలు చేస్తారు. ఇప్పటిదాకా నమోదు చేసుకున్న సుమారు 200 మంది వైద్యులు బర్డ్ ఆసుపత్రిలోని ఆధునిక ఆపరేషన్ థియేటర్లో జరిగే సర్జరీల ను ఫార్చ్యూన్ గ్రాండ్ రిడ్జ్ హోటల్లో వీక్షిస్తారు. సర్జరీకి సంబంధించి తమకు తెలియని విషయాలను సర్జరీ చేస్తున్న ప్రముఖ వైద్యులను అడిగి తెలుసుకోవచ్చు. బర్డ్ చరిత్రలో తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ కార్యక్ర మానికి వైద్యుల నుండి వచ్చిన స్పందన దృష్ట్యా స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కూడా కల్పించాలని బర్డ్ ట్రస్ట్ నిర్ణయించింది. డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ దీపక్ పర్యవేక్షణలో సమ్మిట్ ఏర్పాట్లన్నీ పూర్తి అయ్యాయని డాక్టర్ రాచపల్లి రెడ్డెప్ప రెడ్డి తెలిపారు. ఫార్చ్యూన్ గ్రాండ్ రిడ్జ హోటల్ లో జూన్ 30 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి సమ్మిట్ ను ప్రారంభిస్తారు. జేఈవో శ్రీమతి సదా భార్గవి ఇతర అధికారులు పాల్గొంటారు.

## 200 మందికి ఉచిత వైద్య సేవలు



పూతలపట్టు, జూన్ 28, మనం న్యూస్ : చిత్తూరు నగరంలోని కట్టమంచి రహదారిలో ఉన్న సంరక్ష సూపర్ స్పెషాలిటీ ఊపిరితిత్తుల ఆసుపత్రి నందు బుధవారం హాస్పిటల్ అధినేతలు వైద్యులు అనీఫ్ బాషా, షమీన భాను లు ఉచిత వైద్యా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 200 మందికి వైద్య సేవలు అందించారు. ఊపిరితిత్తులకు సం బంధిం చి పిఎఫ్టి కంప్యూటర్ పరీక్షలు, ఆస్మా, బిపి, షుగర్, క్షయ వ్యాధు లకు వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధులకు తీసుకోవలసిన సూచనలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఊపిరితి త్తులకు సంబంధించి క్రిటికల్గా ఉన్న వారు కూడా సంప్రదిస్తే వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంరక్ష హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 30 నుండి జూలై 2వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వరాలయంలో పవిత్రోత్సవాలు

తిరుపతి(టీటీడీ), జూన్ 28, మనం న్యూస్: తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో జూన్ 30 నుండి జూలై 2వ తేదీ వరకు మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. ఇందుకోసం జూన్ 29న సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహిస్తారు. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక ఏవైనా దోషాలు జరిగినా, ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా శైవాగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా జూన్ 30న మొదటిరోజు ఉదయం ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం, సాయంత్రం కలశపూజ, హోమం, పవిత్ర ప్రతిష్ఠ నిర్వహిస్తారు. జూలై 1న రెండో రోజు ఉదయం గ్రంథి పవిత్ర సమర్పణ, సాయంత్రం యాగశాలపూజ, హోమం చేపడతారు. జూలై 2న ఉదయం మహా పూర్ణాహుతి, కలశోద్వాసన,పవిత్ర సమర్పణ నిర్వహిస్తారు. సాయం త్రం 6 గంటలకు పంచమూర్తులైన కపిలేశ్వర స్వామి, కామాక్షి అమ్మవారు, విఘ్నేశ్వరస్వామి, సుబ్రమణ్యస్వామి, చండికేశ్వర స్వామి వార్లకు ఏకాంతంగా ఆస్థానం నిర్వహిస్తారు.

# బక్రీద్ పండుగ త్యాగానికి, మతసామరస్యానికి ప్రతీక

- ఈ పర్వదినాన్ని సుఖ శాంతులతో జరుపుకుకొండి
- చిత్తూరు ఎస్పీ రిశాంత్ రెడ్డి, ఐపిఎస్
- చిత్తూరు పోలీసు వారి తరుపున ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు



చిత్తూరు, జూన్ 28, మనం న్యూస్: బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలు సుఖ శాంతులతో ఈ పర్వదినాన్ని జరుపుకోనేటట్లు చిత్తూరు ఎస్పీ ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడమైనది. ప్రత్యేకంగా గత కొన్ని రోజులుగా ముందస్తు భద్రత చర్యల భాగంగా మసీదుల వద్ద, ముస్లిం ప్రజలు నివసిస్తున్న ప్రదేశాల నందు మత పెద్దలతో పోలీసు అధికారులు సమావేశాలు జరుపుతూ బక్రీద్ పండుగ సందర్భముగా ఎలాంటి సమస్యలు రాకుండా ప్రార్ధన సమయములో మరియు ఇతర కార్యక్రమాలు జరుపునప్పుడు ప్రశాంతంగా జరుప ుకోవాలని సూచిస్తూ విజ్ఞప్తి చేశారు. కావున ప్రజలు క్రింద కనబరిచిన విషయాలను గుర్తుంచుకొని జిల్లా నందు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు వారికి సహకరించవలసినదిగా విన్నపము. అమలులో ఉన్న కౌ ప్రొటెక్షన్ 2017 చట్టంప్రకారము గోవులను వధించడం చట్టరీత్య నేరం. గోవులను ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశం కు తరలిస్తున్న సందర్భా లలో తగిన పత్రాలను వుంచుకొనవలను. శాంతి భద్రతల సమస్యలు, మత సంఘర్షణలను ఉత్పన్నం అయ్యే విధంగా ఎవ్వరు ప్రవర్తించ కూడదు, ప్రేరేపించకూడదు. అలా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కటిన చర్యలు తీసుకోనబడును. సోషియల్ మీడియా నందు మతసంఘర్షణలు తలెత్తే పోస్టు లు పెట్టకండి. పుకార్లను నమ్మవద్దు, అపోహాలు, వదంతులను నమ్మి చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయరాదు. ఎక్కడైనా ఏదైనా అసాంఘిక, అనైతిక కార్యక్రమాలు జరుగుతుంటే డయల్ 100 లేదా లోకల్ పోలీస్ వాట్స్యాప్ నెంబర్ 9440900005 కి తెలియజేయండి.

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు









తిరుపతిటౌన్, జూన్ 28, మనం న్యూస్: ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఎక్సైజ్ మరియు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు కె.నారాయణ స్వామి, రాష్ట్ర విద్యుత్తు, అటవీ భూగర్భ గనుల శాఖామాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మరియు రాష్ట్ర పర్యాటక, యువజన క్రీడా శాఖా మాత్యులు ఆర్.కె.రోజా,చిత్తూరు తిరుపతి ఎంపీలు రెడ్డప్ప, మద్దిల గురుమూర్తి, జిల్లా పరిషత్ చైర్మన్ గోవింద ప్ప శ్రీనివాసులు, శాసన మండలి సభ్యులు, జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణా రెడ్డి, ఎస్.పి పరమేశ్వర్ రెడ్డి, శాసన సభ్యులు, జే.సి. డి.కే. బాలాజీ తదితరులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు ఈ పండుగ జరుపుకుంటారని, త్యాగనిరతికి బక్రీద్ పండుగ నిదర్శన మన్నారు. బక్రీద్ పండుగ ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన పండుగ అని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో సిరి సంపదలతో తుల తూగాలని, సుహృద్భావ వాతావరణంలో పండుగను జరుపు కోవాలని వారు ఆకాంక్షించారు..

# గుండెలగుంటలో జగనన్న సురక్ష కార్యక్రమం

- పంచాయతీ సెక్రటరీ ఆనంద్ బాబు



తొట్టంబేడు, జూన్ 28, మనం న్యూస్: మండలంలోని గుండెలగుంట సచివాలయ పరిధిలో జగన్నన్న సుర్క్ష ప్రోగ్రాం నిర్వ హించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నోడల్ ఆఫీసర్ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ కార్యక్రమం జయప్రదం కావాలని వాలెంటీర్స్ కు తెలియచేసారు. ప్రతి ఒక్క వాలంటీర్ ప్రతి ఇంటికి వెళ్లి 11రకాల సర్టిఫికెట్స్ రుసుము లేకుండా ప్రభుత్వం ఇస్తున్నదని ప్రజలకు తెలియచేయండి అని అన్నారు.పంచాయతీ కార్యదర్శి ఆనందబాబు మాట్లాడుతూ ప్రజలకు సేవా చేయటానికే గ్రామ సచివాలయలు ఏర్పాటు చేసిందని వాలెంటర్స్ అందరు సేవాచేస్తే ప్రభుత్వంకి మంచి పేరు వస్తుందని కార్యదర్శి తెలిపారు. వెల్ఫేర్ అసిస్టెంట్ రాజశేఖర్ మాట్లాడుతూ గురువారం నుండి డోర్ టు డోర్ సర్వే జరగాలని సర్వే పర్మేట్ చదివి వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆనందబాబు. నోడల్ ఆఫీసర్ సురేందర్ రెడ్డి,వెల్ఫేర్ అసిస్టెంట్ రాజశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ భాష, పావన్ కుమార్,వాలెంటర్స్ పాల్గొన్నారు.

# జగనన్న సురక్షపై అలసత్వం వద్దు

- కమిషనర్ హరిత ఐఏఎస్





తిరుపతి కార్పొరేషన్, జూన్ 28, మనం న్యూస్: జగనన్న సురక్ష కార్యక్రమంపై అలసత్వం వద్దని, ప్రజలందరికి జగనన్న సురక్ష గురించి విపులంగ వివరించి, వారికి అవసరమైన సర్టిఫికెట్స్ మంజురు చేయించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేసే విధానంపై నగరపాలక సంస్థ అధికారులతో కమిషనర్ హరిత ఐఏఎస్ బుధవారం సాయంత్రం సమిక్షించడం జరిగింది. ఈ సంధర్భంగా అధికారులతో కమిషనర్ హరిత మాట్లాడుతూ అర్హులైన ప్రజలందరి ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దేశంతో, అర్హులై వుండి కూడా కొన్ని సర్టిఫికెట్లు లేక పథకాలను పొందలేక పోతున్న వారిని సర్వే ద్వార గుర్తించి వారికి పథకాలు అందేలా చూసేందుకే ఈ జగనన్న సురక్ష కార్యక్రమమని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా ప్రజలకి అవసరమైన 11 రకాల సర్టిఫికెట్స్ క్యాస్ట్, నివాస ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, బర్త్, డెత్ ధ్రువీకరణ పత్రాలు, మ్యారెజ్ సర్టిఫికెట్స్, ఫ్యామిలి మెంబర్స్ సర్టిఫికెట్స్, కొత్తరేషన్ కార్డ్, రేషన్ కార్డ్ విభజన, భూకొనుగొలు అనంతరం ఆన్లైన్లో నమోదు, ఆన్లైన్లో భూవివరాల నమోదులో మార్పులు చేర్పులు, కౌలు గుర్తింపు కార్డులు ఎలాంటి చార్జీలు తీసుకోకుండ ఇవ్వడం జరుగుతుందని ప్రజలందరికి తెలియజేయాలన్నారు. ప్రజల చేత దరఖాస్తు చేయించి ఉచితంగా అందించాలన్నారు. ప్రజల దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి సర్టిఫికెట్స్ ను సిద్దం చేయించి, మీ ఏరియా పరిధిలో మీకు కేటాయించిన తేదిలో జరిగే క్యాంపుకు వారిని పిలిపించి సర్టిఫికెట్స్ ను అందజేయడం జరుగుతుందన్నారు. క్యాంపులు జరిగే చోట ప్రజలకి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మన పరిధిలో పకడ్బందిగా చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫిసర్ డాక్టర్ హరికృష్ణ, ఆర్.ఎఫ్.ఓ శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, ఫైర్ ఆఫిసర్ శ్రీనాధ్ రెడ్డి, డిఈలు, ఆర్.ఐలు, శానిటరీ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## కురుబ, కురుమ, కురవ జిల్లా కమిటీ ఎంపిక

- సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు



తిరుపతి ప్రెస్ క్లబ్, జూన్ 28, మనం న్యూస్ : తిరుపతి జిల్లా , కురుబ, కురుమ , కురవ సంఘం పెద్ద జంబో కమిటీని గత నెల 28న ఎంపిక చేసినట్లు ఆ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా తిరుపతి ప్రెస్ క్లబ్లో బుధవారం మీడియా ముందు ఆ కమిటీ నూతన సభ్యులను శాలువాలు కప్పి సత్కరించారు. జబ్బల శ్రీనివాస్ మాట్లాడుతూ కర్ణాటక , తెలంగాణ లలో తమ కులానికి ప్రభుత్వం భూమిని , భవనాన్ని నిర్మించుకోవడానికి నిధుల్ని కేటాయించారని కొనియాడారు. ఏపీ సీఎం వైయస్. జగన్మోహన్ రెడ్డిని తాము కలిసి మూడు ఎకరాల స్థలాన్ని , భవనం కోసం ఐదు కోట్ల నిధుల్ని తమకు కేటాయించాలని కోరుతామని తెలియజేశారు. ఈ మీడియా సమావేశంలో కొత్త కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా వైసిపీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా షేక్ తబ్రోజ్ నియామకం



రామకుప్పం, జూన్ 28, మనం న్యూస్ :కుప్పం నియోజ కవర్గం రామకుప్పం మండలానికి చెందిన షేక్ తబ్రోజ్ బుధవారం వై. ఎస్సార్ సి. పి జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియామకం చేశారు ఈ సందర్బంగా తబ్రోజ్ మాట్లాడతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్సీ భరత్ ఆశీస్సులతో చిత్తూరు జిల్లా వై. ఎస్సార్. సి. పి మైనార్టీ సెల్ అధ్యక్షడు షఫి అహ్మద్ నన్ను జిల్లా మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శిగా నియమించారన్నారు వై. సి. పి పార్టీ కోసం మైనార్టీ అభివృద్ధి కోసం ఇంకా ఉత్సాహంతో పనిచేస్తానన్నారు నన్ను నమ్మి నాకు సహకరించిన మండల వై. సి. పి అధ్యక్షడు బాబూరెడ్డి ఎం. పి. పి సుబ్రహ్మణ్యం జడ్. పి. టి. సి నితిన్ కో కన్వీనర్ చంద్రారెడ్డి కి సర్పంచ్ మురళి అప్పి సందిల్ కి కృతజ్ఞతలు తెలియజేశారు

## మదనపల్లి జిల్లా ఆసుపత్రిని 350 పడకలకు అప్‌గ్రేడ్

- ఏపీఎంఎస్ఐడిసి ఎండి మురళీధర్ రెడ్డి వెల్లడి



మదనపల్లి క్రైమ్, జూన్ 28, మనం న్యూస్: మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని 150 పడకల నుండి 350 పడకల ఆస్పత్రిగా అప్గ్రేడ్ చేసి మేటర్నిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని ఏపీఎంఎస్ఐడిసి ఎండి మురళీధర్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన విజయవాడ నుంచి వచ్చిన పలువురు అధికారులతో కలసి బుధవా రం మదనపల్లి మండలంలోని ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల, మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీచేశారు. విజయవాడ నుంచి మదనపల్లికి వచ్చిన ఆయన మొదట ఆరోగ్యవరం మెడికల్ కాలేజీ, జిల్లా ప్రభుత్వ అసుపత్రి భవన నిర్మాణాలను పరిశీలిం చారు. అస్పత్రిలో రోగులకు అందుతున్న సేవలపై ఆరాతీశారు. ప్రస్తుత 150 పడకల అస్పత్రిని మరో 200 పడకలుగా పెంచి, మొత్తం 350 పడకల మెటర్నిటీ అసుపత్రిని చేస్తామని మురళీధరరెడ్డి మీడియాకు తెలిపారు.

## సురక్ష కార్యక్రమంపై ఊలపాడు గ్రామ సచివాలయంలో తహాశీల్దార్



రామసముద్రం,జూన్ 28, మనం న్యూస్ : మండలంలోని ఉలపాడు పంచాయతీ కేంద్రంలో గ్రామ సచివాలయం నందు తహసిల్దార్ దైవరాజన్ బుధవారం సచివాలయ సిబ్బందికి గ్రామ వాలంటీర్లకు సచివాలయ కన్వీనర్లకు గృహ సారథులకు జులై 1వ తేదీ నుంచి ప్రారంభం కాబోయే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని లబ్ధిదారులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రతిష్టంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు రెడ్డి విరె గౌడ్. సుధాకరరెడ్డి, వెంకటరణ సచివాలయ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శి రామక్రిష్ణ ,గృహ సారదలు,తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌తో మృతి చెందిన భాషా

- మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సాయం



తిరుపతి, జూన్ 28, మనం న్యూస్ : స్థానిక పెద్ద కాపు విధికి చెందిన టు వీలర్ మెకానిక్ స్టార్ భాష ఆకస్మికంగా క్యాన్సర్ వ్యాధితో మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి తిరుపతి జిల్లా టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవుల మునిరెడ్డి ఆధ్వర్యంలో మృతుడు సొంత గ్రామమైన సి. మల్లవరం గ్రామంలో అతని కుమారుడకు పదివేల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. అంతేకాకుండా అసోసియేషన్ తరపున సంఘం నేతలు సభ్యులు టూ వీలర్స్ మెకానిక్స్ మృతుడు భౌతిక కాయం వద్దకు చేరుకుని ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవుల మునిరెడ్డి మాట్లాడుతూ తిరుపతి జిల్లా పరిధిలోని టూ వీలర్స్ మెకానిక్ వారి కుటుంబ ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా అసోసియేషన్ పనిచేస్తుందన్నారు. ప్రతినిత్యం టూ వీలర్స్ మెకానిక్స్ తమ జీవితాలను పణంగా పెట్టుకుని పని చేస్తున్నారన్నారు. నేటి ఆధునిక యుగంలో మెకానిక్ కు చాలీచాలని కూలీ డబ్బులతో కుటుంబాన్ని కాపాడుకోవడం కష్టతరంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో అసోసియేషన్ తరపున తమ వంతు కొంత ఆర్థిక సాయం చేసి మీ కుటుంబాన్ని ఆదుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా మార్కెట్లోకి విడుదలవుతున్న కొత్త రకాల టూ వీలర్స్ పై అవగాహన కల్పించడంతోపాటు అందులోని మెలకువలు కూడా మెకానిక్ లకు శిక్షణ ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి ఒక్క టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మెకానిక్ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తున్నామని చెప్పారు. మరి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు సభ్యులు జలంధర్ ఉపేంద్ర నరేంద్ర చంద్రగిరి ఇన్చార్జి కుమార్ సురేష్ లక్ష్మణరావు ఎలక్ట్రికల్ ఇన్చార్జి రమేష్ మెకానిక్స్ పాల్గొన్నారు.

## నేడు శింగసముద్రం పంచాయితీలో గడపగడపకి మనప్రభుత్వం కార్యక్రమం



రామకుప్పం, జూన్ 28, మనం న్యూస్: రామకుప్పం మండలం సింగ సముద్రం గ్రామ పంచాయితీలో నేడు గురువారం ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో గడపగడపకి మనప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని మండ ల వై.సి.పి అధ్యక్షడు బాబూరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి ఏ. ఎం. సి రెస్కో సింగల్ విండో ఛైర్మెన్లు డైరెక్టర్లు ఎంపీపీ. జడ్.పి.టి.సి కో ఆప్షన్ సర్పంచులు ఎంపిటీసీలు సంబంధిత అధికార్లు సచివాలయ కన్వీనర్లు గృహ సారధులు వార్డు మెంబర్లు వివిధ హోదాల్లో ఉన్న సీనియర్ నాయకులు పంచాయతీల వారీగా ఉన్న వార్డు మెంబర్లు వైయస్సార్సిపి కుటుంబ సభ్యులు పాల్గొని జయ ప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు అదేవిదంగా 26,27 తేదీల్లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రామకుప్పం పల్లె భాట కార్యక్రమం విజయవంతం చేసిన సర్పంచులు ఎం. పి. టి. సిలు వై.సి.పి కుటుంబసభ్యులు ప్రభుత్వ అధికార్లుకి మండల వై. సి. పి అధ్యక్షడు బాబురెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జగనన్న సురక్షలో కోరిన ధృవ పత్రాల పంపిణీకి సిద్ధం కావాలి



తిరుపతి, జూన్ 28, మనం న్యూస్: జిల్లాలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన ధృవ పత్రాలు ముద్రణ కు అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్లు సిద్దంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అమరావతి నుండి సి.ఎం.ఓ కార్యాలయ సెక్రటరీ భరత్ గుప్త వర్చువల్ విధానంలో జిల్లా లో జగనన్న సురక్ష క్యాంపు రోజు అందించాల్సిన ధృవ పత్రాలు , ఇతర ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించగా, తిరుపతి క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్, జేసి డి కె బాలాజీ , ఆర్డీఓ లు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులకు సూచిస్తూ సచివాలయం పరిధిలో సురక్ష సర్వే పూర్తి అయిన 7 రోజుల తరువాత జూలై 1 నుండి నెలపాటు క్యాంపులు నిర్వహించి అందించాల్సి వుందని అందుకు తగ్గ మెటీరియల్, హాలో గ్రామ్స్ , ప్రత్యేక పేపర్ వంటివి సిద్దం చేసు కోవాలని సూచించారు. రేషన్ కార్డుల మార్పులు, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ , కుల ధృవీకరణ, ఆదాయ, ఆధార్ కు మొబైల్ అనుసంధానం వంటివి ప్రధానంగా దృష్టి పెట్టాలని సూచించారు. నేటి వరకు 115 సచివాలయాలు 78 వేల గృహాల సందర్శన ఈ ఐదు రోజుల్లో చేపట్టామని 31 వేల టోకెన్లు రైజ్ అయ్యాయని అవసరమైన ధృవపత్రాలకు సర్వే జరిగిన 7 వ రోజు నుండి అంటే జూలై 1 నుండి నెలపాటు అందించాలని సూచించారు. ఈ సమీక్షలో డి ఆర్ ఓ కోదండామిరెడ్డి, ఆర్డీవోలు కనక నరసారెడ్డి , రామారావు , కిరణ్ కుమార్, డి ఎల్ డి వో సుశీల దేవి పాల్గొన్నారు.

## మదనపల్లిలో అస్సాం పోలీసుల ఆరా

- ప్రేమ జంటను పట్టుకుని వెంట తీసుకు వెళ్లిన వైనం...



మదనపల్లి క్రైమ్, జూన్ 28, మనం న్యూస్ : మదనపల్లికి అస్సాం పోలీసులు రావడం కలకలం రేపింది. అస్సాం నుంచి లేచిపోయివచ్చిన మైనర్ ప్రేమ జంటను సోమవారం అదుపులోకి తీసుకుని రూరల్ పోలీస్ స్టేషన్ లో ప్రశ్నించారు. ఇటీవల అస్సాం రాష్ట్రంలోని ఓ పట్టణానికి చెందిన ఓ ప్రము ఖుడి కుమార్తె మదనపల్లి ప్రాంతానికి చెందిన యువకుడితో ప్రేమలో పడి లేచిపోయి వచ్చేసినట్లు గుర్తించారు. దీంతో అస్సాం పోలీసులు మదనపల్లికి వచ్చిన ప్రేమ జంటను అస్సాం తీసుకెళ్లారు.

# నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో ఉండండి

- ఓటర్ తప్పు ఒప్పులో అనుమానాలుంటే పార్టీ దృష్టికి తీసుకురాండి...
- క్లస్టర్ ఇంచార్జ్ బూత్ కన్వీనర్లుతో సమావేశం...
- పులివర్తి సుధా రెడ్డి



చంద్రగిరి, జూన్ 28, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల్లో ఉండండి అని టిడిపి చిత్తూరు జిల్లా పార్లమెంటు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులవర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి హితవు పలికారు. బుధవారం చంద్రగిరిలోని స్థానిక కొత్తపేట దాసరి వీధి ఎంపీటీసీ సెగ్మెంట్ ఒకటి లో ఆమె పర్యటించారు. మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, అధ్యక్షతన, జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్ బాషా, నాయకులు స్వాగతం పలికారు. అనంతరం క్లస్టర్ ఇంచార్జులు, బూత్ కన్వీనర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ వెరిఫికేషన్ అత్యంత కీలకమైనదని టిడిపి ప్రజలకు ఆమె సూచించారు. ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పని చేయాలన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అభ్యర్థి పులివర్తి నానిని గెలిపించాలని, నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పథకాలు ప్రజలకు వివరించాలని కోరారు.అదేవిధంగా వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను నాయకులు మరియు కార్యకర్తలు ఒక ఆయుధంగా తీసుకుని ప్రతి కుటుంబ సభ్యులకు తెలియజేయాలని పిలుపునిస్తూ, తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు డిష్ గోపి, మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రాయల్, లంకెల్ల లలిత, హుస్సేన్, సక్కూరు ధనంజ రెడ్డి, మంగాపురం భాస్కర్, శంకర్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహతీలో ధ్యాన విజయోత్సవాలు

- తిరుపతి స్పిరిచ్యువల్ సొసైటీ 30 వార్షికోత్సవం
- దశాబ్దాల ధ్యాన చరిత్ర- సంఘం అధ్యక్షులు కంచి రఘురామ్



తిరుపతి ప్రెస్ క్లబ్, జూన్ 28, మనం న్యూస్ : గత 3 దశాబ్దాలుగా తిరుపతిలో శ్వాస మీద ధ్యాస ఊపిరిలో దేవుడున్నాడు అనే సిద్ధాంతం పై తిరుపతి సొసైటీ ధ్యాన కేంద్రం నిర్వహించబడు తున్నదని, ఈ 30వ వార్షికోత్స వాన్ని ధ్యాన విజయోత్స వాలుగా జూలై 1 , 2 తేదీలలో రెండు రోజులపాటు టీటీడీ మహతి ఆడిటోరియం నందు ఘనంగా నిర్వహిస్తున్నట్లు, ఆ సొసైటీ అధ్యక్షులు కంచి రఘురాం వెల్లడించారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో బుధవారం మీడియా ముందు సీనియర్ జర్నలిస్టు జి .శ్రీధర్ (హన్స్ ఆఫ్ ఇండియా). ఇంచార్జ్ వీరి చేతుల మీదుగా ఆ సొసైటీ వారి జీవనామృతం బుక్ లెట్‌ను విడుదల చేశారు. అదేవిధంగా ప్రముఖ ఛానల్ టీవీ5 కెమెరామెన్ శేఖర్ చేతుల మీదుగా ఆధ్యాత్మిక పై ముదించిన (ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస) ధ్యానంలో చేయాల్సిన విషయాలపై ముద్రి ంచిన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ , శేఖర్లను శాలువా తో సత్కరిం చారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన ధ్యానంపై తాము మహతిలో తలపెట్టిన కార్యక్రమానికి విచ్చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో స్పిరిచువల్ సొసైటీ సభ్యులు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లి బియ్యం స్కామ్‌లో డీటీ అరెస్ట్

- రూ. 4.60 కోట్ల పేదల బియ్యం దారి మళ్లింపు







మదనపల్లి క్రైమ్, జూన్ 28, మనం న్యూస్: తంబళ్లపల్లి బియ్యం గోడౌన్‌లో ఆరు నెలలు క్రితం పేదలకు అందించాల్సిన పిడిఎస్ బియ్యం, చక్కర, తదితర సరుకులను గుట్టు చప్పుడు కాకుండా బ్లాక్ మార్కెట్లోకి దారి మళ్లించి సొమ్ము చేసుకున్నారు. డిటి హరి ప్రసాద్, డీఈఓలు రూ.4.60 కోట్ల బియ్యం స్కాంకు పాల్పడి అడ్డంగా దొరికి పోయారు. భారీ స్కామ్‌కు పాల్పడ్డ తంబళ్లపల్లి పౌర సరఫరాల బియ్యం గోడౌన్ డిప్యూటీ తహసీల్దార్ హరిప్రసాద్‌ను బుధవారం మదనపల్లి డిఎస్పీ కేశప్ప, సీఐ షాదిక్ ఆలీలు అరెస్టు చేశారు. డిఎస్పీ కథనం మేరకు తంబళ్ల పల్లి డిప్యూటీ తహసిల్దార్ హరిప్రసాద్, ఇంచార్జి డీటీఓ సదాశివలు పేదలబియ్యం దారి మళ్లించి బ్లాక్‌లో అమ్మేశారని తేలడంతో అరెస్టు చేశామని తెలిపారు.

# శ్వేత పత్రాన్ని విడుదల చేయాలి

- అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత టీటీడీ ది
- టీటీడీకి వంతు పాడుతున్న బిజెపి నాయకులు
- టిడిపి నగర ప్రధాన కార్యదర్శి నైనార్ మహేష్ యాదవ్

తిరుపతి ప్రెస్ క్లబ్, జూన్ 28, మనం న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి దర్శనాలకు సంబంధించిన శ్రీవాణి ట్రస్ట్ నిధులపై స్పష్టమైన శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని, భక్తుల యొక్క అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత టిటిడి అధికారులపై ఉందని, అధికారులకు స్థానిక బిజెపి నాయకులు గొంతు పాడుతున్నారని ఇలాంటి తరుణంలో భక్తుల మనోభావాలు దెబ్బతీస్తాయని తెలుగుదేశం పార్టీ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి నైనార్ మహేష్ అన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం మునిశేఖర్ రాయల్, ఆముదాల తులసి రామ్, రామ్మూర్తి రాయల్, జ్యోతి కుమార్, ప్రకాష్,గోవిందా చారి జ్ఞాన శేఖర్ లతో కలసి మహేష్ మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్ట్ నిధులపై శ్వేత పత్రం ఇచ్చిన టికెట్లు మొత్తం ఎన్ని అవి ఆఫ్ లైన్ లో ఎన్ని ఇచ్చారని ఆన్లైన్ లో ఎన్ని ఇచ్చారని, వీటి తాలూకు వసూలైన సొమ్ము క్షుణ్ణంగా విడుదల చేయాలని, తమతో పాటు ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తే, టీటీడీ రిలీజ్ చేసిన శ్వేత పత్రం లో వాస్తవాలు లేవన్నారు. వాస్తవంగా ఆన్లైన్ లో ఎంతమంది , ఆఫ్లైన్ లో




ఎందరు భక్తులు శ్రీవారిని దర్శనం చేసుకున్నారని , సంబంధిత 850 కోట్ల నిధులపై క్లీన్ చిట్ గా శ్వేత పత్రం విడుదల చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు.

## రైతుల మిత్రుడు చిన్నారెడ్డి ఆకస్మిక మృతి

- నేడు అంత్యక్రియలు



కురబలకోట, జూన్ 28, మనం న్యూస్:మండలంలోని కనసానివారిపల్లెకు చెందిన నీరుగట్టు చిన్నారెడ్డి (వెంకట్రమణారెడ్డి) (60) బుధవారం సాయంత్రం బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఇతను ఇదివరలో గ్రామ రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరించేవాడు. పేదలకు ఫెన్షన్లు ఇప్పించాడు. ప్రజలకు తనదైన సేవలు అందించాడు. గ్రామంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాడు. పంటల నూర్పిడి మిషన్ ద్వారా రైతులకు చేదోడుగా నిలిచేవారు. రైతుల మిత్రుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. కళాకారుడిగా కూడా గుర్తింపు ఉంది. గుంటూరుకు చెందిన వివి చలపతిరావు సారధ్యంలో ద్రౌపది వస్త్రాపహరణం నాటకంలో శిశుపాలుడిగా అద్భుతంగా నటించేవాడు. జనం మెచ్చుకునేవారు.పైగా గ్రామంలోనే వీరిది చెప్పుకోతగ్గ ఉమ్మడి కుటుంబంగా ఉండేది. ఇతని కుమారుడు నీరుగట్టు ప్రతాప్ రెడ్డి బాగా చదివి అమెరికాలో ఉద్యోగం చేస్తున్నారు. తండ్రి చిన్నారెడ్డిని కూడా కొన్నాళ్లు అమెరికాకు తీసుకెళ్లి తన వద్ద ఉంచుకున్నాడు. తిరిగి స్వగ్రామం వచ్చిన చిన్నారెడ్డి రైతులకు పంట నూర్పిడి మిషన్ ద్వారా సేవల అందించేవాడు. తెలిసినవారు కనబడితే నా కొడుకు ప్రతాప్ ప్రయోజకుడు అయ్యాడు.. అమెరికాలో బాగా ఉన్నాడు.. నా జీవితానికి ఇది చాలు అనేవాడు. ఇంతలో ఇతని ఆకస్మిక మృతి కలచి వేస్తోంది. పలువురు విచారం తో పాటు సంతాపం వ్యక్తం చేశారు.

## శ్రీ వినాయక స్వామి పాలక మండలి ప్రమాణం స్వీకారం



కుప్పం, జూన్ 28, మనం న్యూస్: కుప్పం మండలం మల్లనూరు పంచాయతీ సంబంధించి పొన్నంగురు గ్రామంలో నెలకొనియుండు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయము పాలకమండలి ప్రమాణస్వీకారోత్సవం అతి వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ భరత్ మండల కన్వీనర్ మురుగేష్, ఎండోమెంట్ అధికారులు జెడ్పిటిసి,ఎంపిపి, మరియు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని జయప్రదం చేసినారు. చైర్మన్‌గా వీరమని మరియు డైరెక్టర్స్ గా భారతి సుందరారజులు, ఖ. పళని, మునిరత్నం, ప్రమీల,ఎలంగోవన్, రూప, శివసుబ్రమణ్యం, జయపాల్ నాయుడు, కృష్ణమూర్తి, శ్రీనివాసులు మరియు గౌరవ అధ్యక్షులుగా పొన్మని, శక్తి (ఊరి గౌడు) నియమించారు.

## సెప్టెంబర్ 30 నాటికి భూహక్కు పత్రాల పంపిణీ పూర్తి చేయండి

- జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య



కర్నూలు, జూన్ 28 మనం న్యూస్ : సెప్టెంబర్ 30 నాటికి భూహక్కు పత్రాల పంపిణీ పూర్తి చేయాలనిజాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య రీ సర్వే సిబ్బందిని ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని రీ సర్వే డాటా ప్రాసెసింగ్ సెంటర్ ను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తనిఖీ చేశారు.జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య మాట్లాడుతూ లోని రీ సర్వే డాటా ప్రాసెసింగ్ వేగవంతం చేయాలని ప్రాసెసింగ్ చేయడంలో ఏదిని సమస్యలుంటే వెంటనే నా దృష్టికి తేవాలని జాయింట్ కలెక్టర్ రీ సర్వే సిబ్బందిని ఆదేశించారు. ఆగస్టు 31వ తారీఖు నాటికి ఖ్ఖు మరియు పబ్లికేషన్ పూర్తి కావాలని, సెప్టెంబర్ 30 వ తారీఖు నాటికి స్టోన్ ప్లాంటేషన్ , మరియు భూ హక్కు పత్రాల పంపిణీ పూర్తిచేయాలని ల్యాండ్ సర్వే ఏడి ని రీ సర్వే సిబ్బందిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లు, విలేజ్ సర్వేయర్లు, తహసిల్దారులు, డిప్యూటీ తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జా తారకం విగ్రహావిష్కరణ

- పుష్పాంజలి ఘటించిన అంజయ్య
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మడివరం







తిరుపతి, జూన్ 28, మనం న్యూస్ : బడుగు బలహీన వర్గాల ఉద్యమ నేత డాక్టర్ బజాతారకం విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) దక్షిణాది రాష్ట్రాల అధ్య క్షుడు పి. అంజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజయ్య అందరి నేతలతో కలిసి బొజ్జా తారకం విగ్రహానికి భూమానులు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా బొజ్జా తారకం చేసిన సేవలను కొని యాడా రు. పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. పిట్టా వర ప్రసాద్, పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు పిళ్ళా శ్రీనివాసరావు, జిల్లా ప్రధా న కార్యదర్శి చిందాడ అర్జున్, రాష్ట్ర నాయకులు వైకుంఠం, సుబ్బారావు, కృష్ణ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ కాకినాడ జిల్లా, అంబేద్కర్ జిల్లా,పాండుచేరి ప్రాంతలో వివిధ కార్యక్రమా లో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా మీ అందరిని కలసి పార్టీ పటిష్ఠత కు తనవంతు సహకారం అంది స్తానన్నారని తెలిపారు.

## కౌలుకు ఇచ్చిన ఆవులను తిరిగి ఇమ్మంటే దాడి చేసిన రాజప్ప




మదనపల్లి, జూన్ 28, మనం న్యూస్: బ్రతుకుతెరువు కోసం బెంగుళూరుకు వలస వెళ్త పాడి ఆవులను కాపాడాలని అప్పగిస్తే తమను మోసం చేసి నిందలు మోపుతున్నారని రామసముద్రం మండలం కాప్పల్లికి చెందిన కళావతి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ప్రెస్క్లబ్ నందు ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తన ఆవేదన వ్యక్తం చేశారు. మదనపల్లె నియోజకవర్గం రామసముద్రం మండలం కాప్పల్లికి చెందిన కళావతి అనే మహిళా 2020 సంవత్సరంలో అదే గ్రామానికి చెందిన రాజప్పకు మూడు పాలు ఇచ్చే ఆవులను కౌలుకు ఇచ్చి కుటుంబంతో సహా బెంగుళూరుకు వలస వెళ్ళారు. వర్షాలు కురిసి బోర్లు, బావులలో నీరు చేరడంతో వ్యవసాయం చేయడానికి తిరిగి స్వగ్రామానికి చేరుకోవడం జరిగింది. రాజప్పకు అప్పజెప్పిన ఆవులను తిరిగి ఇవ్వాలని అడిగితే దాడిచేసి గాయ పరచడంతో పోలీసులకు ఫిర్యాదు చేయడం కేసు నమోదు చేసి అరెస్టు చేశారని వెల్లడించారు. దాడి చేసిన కేసు ప్రస్తుతం కోర్టులో నడుస్తున్నదన్నారు. అయితే ఆవులను అప్పగించే విషయంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ దృష్టికి సోమవారం తీసుకెళ్తే ఎస్పీకి అటాచ్ చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ స్పందించి రెండు రోజుల్లో మీ పశువుల మీకు అప్పచెబుతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ మా గ్రామానికి వస్తాడని సమాచారం తెలుసుకున్న రాజప్ప రామసముద్రం పోలీస్ స్టేషన్ ఎదుట విషంతాగి ఆత్మహత్యయత్నంకు పాల్పడినట్టు అందరినీ నమ్మించి తమపై ఆరోపణలు చేస్తున్నాడని వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో విచారించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## లంచాలకు తావు లేకుండా సంక్షేమం

- అర్హత ఉంటే ఇంటివద్దకే పథకాలు
- చిన్నారులకు నాణ్యమైన భోజనం అందించండి
- అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే కాటసాని
- గడిగరేవులలో గడప గడపకు మనప్రభుత్వ కార్యక్రమం



గడివేముల, జూన్ 28 (మనం న్యూస్) : లంచాలకు తావు లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం గడిగరేవుల గ్రామ సచివాలయం పరిధిలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి లబ్ధిదారులకు బుక్ లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదప్రజల అభ్యున్నతి కోసం వినూత్నమైన సంక్షేమ పథకాలు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా సంక్షేమ పథకాల సారధిగా సీఎం ప్రశంసలు అందుకుంటున్నారని తెలిపారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో లంచాలకు, వివక్షకు తావు లేకుండా, కార్యాలయాల చుట్టూ తిరిగే దుస్థితి లేకుండా గ్రామ, వార్డు సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. రైతులు తమపోలాల ఆన్ లైన్ లో సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్ శ్రీనివాసులును ఆదేశించారు. వివిధ కారణాల వలన సంక్షేమ పథకాలు అందనివారి వివరాలను వలంటీర్లు తన దృష్టికి తీసుకురావాలన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్క రిస్తానని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆర్.బీ చంద్రశేఖరరెడ్డి, ఎంపీపీ నాగ మద్దమ్మ, సొసైటీ చైర్మన్ చం ద్రశేఖర్రెడ్డి, నంద్యాల జిల్లా వ్యవసాయ కమిటీ చైర్మన్ శిరుప శ్రీనివాసరెడ్డి, భోగేశ్వరం చైర్మన్ సునీల్ కుమార్ రెడ్డి, ఎంపీడీఓ శివ మల్లేశ్వరప్ప, ఏపీఎం హాజరత్, ఎంపీటీ సీ జక్కుల సావిత్రి, కోఆప్షన్ సభ్యుడు భాష, సర్పంచ్ లు రామ్మోహన్ రెడ్డి,నాగేశ్వ రెడ్డి, నారా యణ, వైఎస్సార్సీపీ నాయకులు గోపాలయ్య, రాఘవయ్య, రమణ,దేశం నాగేశ్వర రెడ్డి, శివరామిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రఘు మాధవరెడ్డి, కృష్ణారెడ్డి, రాంభూపాల్ రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, మేఘనాధరెడ్డి, రామకృ ష్ణారెడ్డి, రమేష్, రవీంద్రారెడ్డి, ఉప సర్పంచ్ గోదా ప్రసాద్ పాల్గొన్నారు.

## కార్మిక సంఘాలకు టిడిపి అండగా ఉంటుంది : టిజి భరత్




కర్నూలు జూన్ 28మనం న్యూస్ : కార్మిక సంఘాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జీ టిజి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని మౌర్య ఇన్ లోని పరిణయ ఫంక్షన్ హాల్ లో టి.ఎన్.టి.యు.సి ఆధ్వర్యం లో అన్ని కార్మిక సంఘాలతో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో టిజి భరత్ పాల్గొ న్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సంఘాలు ఎ దుర్కొంటున్న ప్రధాన సమస్యలను తమకు తెలియజేస్తే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. ఈ ప్రభు త్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. అయితే ఈ విషయాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొ న్నారు. అందరూ కలిసికట్టుగా ఉండి ప్రభుత్వ వైఫల్యా లను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇక కార్మిక సంఘాలు ఎదుర్కొంటు న్న ప్రధాన సమస్యలను తమ దృష్టికి తీసుకొని వస్తే పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్తామన్నారు. టిడిపి ప్రకటించబోయే మేనిఫెస్టోలో ఈ సమస్యలను ప్రకటించి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వీటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. టిడిపి అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ అఖిలపక్ష సమావేశంలో ఆర్టీసీ, ఆటో, ఉద్యోగస్తులు, ప్రెస్, సీఐటీయూ, మున్సిపల్, ప్లంబర్స్, మత్స్యకారులు, తదితర కార్మిక సం ఘాలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో టీఎన్టీయుసి కర్నూలు, నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు నరసింహులు, అజీజ్, నేతలు అశోక్, ప్రభాకర్, రామకృష్ణ, శ్రీనివాసులు, మోహన్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూరు టిడిపి అభ్యర్థిగా జయసూర్య

- నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి



నందికొట్కూరు,జూన్ 28, మనం న్యూస్ : నందికొట్కూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గిత్త జయసూర్య నే నందికొట్కూరు అభ్యర్థి అని నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి కార్యకర్తల సమావేశంలో పేర్కొన్నారు. మండల పరిదిలోని అల్లూరు గ్రామంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకట రెడ్డి, నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి ల ఆధ్వర్యంలో నందికొట్కూరు నియోజకవర్గంలో ఉన్న ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరు వెంకట రెడ్డి, మాండ్ర శివానందరెడ్డి లు మాట్లాడుతూ రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ హయాంలో మాండ్ర శివానందరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి తప్ప ఏమీ జరగలేదన్నారు. నేతలు అవినీతి అక్రమాలకు తప్ప అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. 2024 ఎన్నికల్లో మన నందికొట్కూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గా గిత్త జయసూర్యను అభ్యర్థిగా ప్రకటిస్తున్నామని కార్యకర్తలకు తెలిపినట్లు తెలిసింది. ప్రతి గ్రామంలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని, అధికార పార్టీ చేపడుతున్న ప్రజా వ్యక్తిరేఖ విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం గిత్త జయసూర్య మాట్లాడుతూ తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మన పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి,జిల్లా అధ్యక్షులు గౌరు వెంకట రెడ్డి ఆశీస్సు లతో నన్ను అభ్యర్థిగా ప్రకాయించడం ఆనందంగా ఉందన్నారు. వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని, ఇచ్చిన అవకాశాన్ని వమ్ము చేయకుండా పార్టీ గెలుపుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాండ్ర ఉమాదేవి, గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, పలుచాని మహేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు నాణ్యమైన భోజనం అందించండి



గడివేముల, జూన్ 28 (మనం న్యూస్) : అంగన్వాడి కేంద్రాలలో చదివే చిన్నారులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సూచించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే గ్రామంలోని అం గన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వం చిన్నారులకు, గర్భి ణీలకు, బాలింతలకు ఇస్తున్న పౌష్టికాహారం పై అడిగి తెలుసుకు న్నారు. చిన్నారులకు అందించే భోజనం నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.కార్యక్ర మంలో జెడ్పీటీసీ ఆర్.బీ చంద్ర శేఖరరెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, సొసైటీ చైర్మన్ చం ద్రశేఖర్రెడ్డి, నం ద్యాల జిల్లా వ్యవసాయ కమిటీ చైర్మన్ శిరుప శ్రీనివాసరెడ్డి, భోగేశ్వరం చైర్మన్ సునీల్ కుమార్ రెడ్డి, ఎంపీడీఓ శివ మల్లేశ్వరప్ప, ఏపీఎం హాజరత్, ఎంపీటీ సీ జక్కుల సావిత్రి, కోఆప్షన్ సభ్యుడు భాష, సర్పంచ్ లు రామ్మోహన్ రెడ్డి,నాగేశ్వ రెడ్డి, నారాయణ, వైఎస్సార్సీపీ నాయకులు గోపాలయ్య, రాఘవయ్య, రమణ,దేశం నాగేశ్వరరెడ్డి, శివరామిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రఘు మాధవరెడ్డి, కృష్ణారెడ్డి, రాంభూపాల్ రెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, మేఘనాధరెడ్డి, రామకృ ష్ణారెడ్డి, రమేష్, రవీంద్రారెడ్డి, ఉప సర్పంచ్ గోదా ప్రసాద్ పాల్గొన్నారు.

## సివిల్ రైట్స్ డే నిర్వహించి చట్టాలపై అవగాహన కల్పించండి



గోస్పాడు జూన్ 28 మనం న్యూస్ : నంద్యాల జిల్లా గోస్పాడు మండలంలో ఈనెల 30 తారీఖున జిల్లెల్ల గ్రామంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని, ఆంధ్రప్రదేశ్ దళిత సమాఖ్య మరియు శ్రీ సొసైటీ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు, గోస్పాడు మండలం కన్వీనర్ నాగ లక్ష్మమ్మ, కృష్ణ మరియు మద్దిలేటి ఎమ్మార్వో కి మరియు ఎస్సైకి,మెమొరండం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో నిరీక్షణ రాసులు, ఎక్కువగా ఉండటంతో, చట్టాలపై అవగాహన లేదని,అంటరానితనం, వివక్షత, మానవ అభివృద్ధికి ఆటంకమని, వాటినని రూపుమాపటం కోసం ,జస్టిస్ పున్నయ్య, తీసుకొచ్చిన సిఫార్సులు జీవో నెంబర్. 128 ప్రకారం ,ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ డే,నిర్వహించి చట్టాలపై అవగాహన కల్పించాలని,ఈ సందర్భంగా అధికారులను కోరారు. అభివృద్ధి జరగాలంటే స్నేహభావంతో ప్రజలు ఉండాలని ,మనిషినీ గౌరవించడం,మనిషి నీ, మనిషిగా చూడటం, అంటరానితనం పాటించడం, మనిషిని కొట్టడం నేరమని చెప్తున్నటువంటి, చట్టాలు ప్రతి మానవుడు తెలుసుకోవాలని, పౌర హక్కుల దినోత్సవం, మానవ హక్కులను తెలియజేయడమే,ప్రధాన ఉద్దేశమని ఈ సందర్భంగా సంయుక్తం ప్రకటనలో తెలియజేశారు. ప్రతి పౌరుడు రాజ్యాంగం గురించి తప్పకుండా తెలుసుకోవాలి తెలియజేశారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్..

- ముస్లిం సోదర సోదరీమణులకు ప్రజాప్రతినిధుల బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

తిరుపతి, జూన్ 28, మనం న్యూస్: త్యాగాన్ని క్షమను గుర్తు చేస్తూ, స్వార్థాన్నిత్యజించాలన్నదే బక్రీద్ మనకు ఇచ్చే సందేశమని ఈ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. నారాయణస్వామి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఉషశ్రీ చరణ్,రాష్ట్ర అటవీ,విద్యుత్, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి,రాష్ట్ర పర్యాటకసాంస్కృతిక మరియు యువ జనాభివృద్ధి శాఖ మంత్రి ఆర్.కె.రోజా, రాజంపేట,చిత్తూరు పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి,ఎన్. రెడ్డప్ప,జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు,జిల్లా కలెక్టర్ సగిలిషన్మోహన్, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు,జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్. రాజశేఖర్ తదితరులు.

## పోలవరం పోరుకేకకు భారీ స్పందన

- ఎక్కడిక్కడే మద్దతు తెలుపుతున్న ప్రజలు
- పార్టీలకు అతీతంగా తరలివస్తున్న నేతలు

ఏలూరు, జూన్ 28 (మనం న్యూస్): పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా చేపట్టిన పోరుకేక మహా పాదయాత్రకు ప్రజలు,నేతల నుంచి విశేష మద్దతు లభిస్తోంది. వివిధ సంఘాల నాయకులు, వైసిపి సహా అన్ని పార్టీల నాయకులూ సంఘీభావం ప్రకటిస్తున్నారు. యాత్రలోనూ, బహిరంగ సభలోనూ పాల్గని సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారు. పలువురు నేతలు యాత్రలో నడుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధానం నిర్వాసితులను గోదారిలో ముంచేసేలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే నెల నాలుగున విజయవాడలో జరిగే మహా ధర్నాకు అందరూ తరలిరావాలని, అప్పుడే భావితరాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఏలూరు జిల్లా కుక్కునూరు, జీలుగుమిల్లి మండలాల్లో సాగిన యాత్రలో ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్, పినపాక మాజీ ఎమ్మెల్యే, ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చందా లింగయ్యదొర, టిడిపి కుక్కునూరు మండల అధ్యక్షులు ఎం.నాగు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మలిశెట్టి యుగంధర్, సిపిఐ నాయకులు కె.లక్ష్మయ్య తదితరులు యాత్రలో పాల్గన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎపిపై కక్ష తీర్చుకుంటోందని ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ విమర్శించారు. పోలవరం పోరుకేక యాత్రకు సంఘీభావం తెలిపేందుకు ఆయన కుక్కునూరు వచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కలిసి పాదయాత్రలో పాల్గన్నారు. చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ 25 ఎంపి సీట్లు ఇస్తే కేంద్రం మెడలు వంచుతామని చెప్పి, నేడు ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతోందని విమర్శించారు. గతేడాది వరదలకు నిర్వాసిత ప్రజలు 25 రోజులపాటు కొండలపైనే ఉన్నారన్నారు. నిర్వాసితులను ముంచి ఆ ఫలాలు పొందేందుకు రాష్ట్ర ప్రజలు ఎవరూ సిద్ధంగా లేరని తెలిపారు. ఉద్యమం ప్రజల కోసమేనని, ఏ పార్టీ కోసమూ కాదని అన్నారు. ప్రజల్లో చైతన్యం రావాలని పిలుపునిచ్చారు. కొద్దిపాటి నిధులిచ్చి కేంద్రం చేతులు దులుపుకోవాలని చూస్తోందని, పునరావాసం బాధ్యత నుంచి తప్పుకోవాలని చూస్తోందని విమర్శించారు. పూర్తి స్థాయిలో నిధులివ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరూ నిర్వాసితుల సమస్యలపై పోరాడాలని కోరారు. 2013 భూ సేకరణ చట్టప్రకారం పరిహారం, భూమికి భూమి, ప్రతి కుటుంబానికీ ఉద్యోగం, ఇల్లు, పునరావాస ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం పోలవరం నిర్వాసితుల గురించి కనీసం పట్టించుకోవడం లేదని, గతేడాది వరద పరిహారం ఇప్పటికీ ఇవ్వలేదని అన్నారు. పార్టీలకతీతంగా అంతా కలిసికట్టుగా పోరాడాలని పాదయాత్రకు తాము పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని టిడిపి నేతలు పేర్కొన్నారు. సిఎం జగన్ నిర్వాసితుల పరిహారంపై బటన్ నొక్కి న్యాయం చేయాలని, రోడ్లు, ఆస్పత్రులు వంటి వాటిని అభివృద్ధి చేయాలని కోరారు. వైసిపి ఎంఎల్‌వి తెల్లం బాలరాజు నిర్వాసితులను కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

# అన్నివర్గాలకు ఉన్నత విద్య




పార్వతీపురం, జూన్ 28 (మనం న్యూస్): పెత్తందార్లకే అందుబాటులో ఉన్న చదువులు.. ఇప్పుడు పేదలకు కూడా అందుబాటులోకి వచ్చాయని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని క్షమించగలమా? అని ప్రశ్నించారు. పెత్తందారీ విద్యావిధానాన్ని బద్ధలు కొట్టి.. అన్నివర్గాలకు ఉన్నతవిద్యను అందిస్తున్నామని సీఎం వైయస్ జగన్ చెప్పారు. పేదల కుటుంబాల్లో వెలుగులు నింపేలా ప్రభుత్వ బడులని తీర్చిదిద్దాం. ప్రైవేట్ బడులతో ప్రభుత్వ బడులు పోటీపడే పరిస్థితికి చేరుకుంది. చదువుల్లో అంటరానితనాన్ని రూపుమాపాం. ప్రభుత్వ బడుల్లోనూ వజ్రాలు, రత్నాల్లాంటి పిల్లలు ఉండాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. రాష్ట్రంలో రాక్షసులతో యుద్ధం చేస్తున్నామని, మీ బిడ్డ తోడేళ్లను నమ్ముకోలేదు.. దత్తపుత్రుడిని నమ్ముకోలేదు. జరగబోయే కురుక్షేత్రంలో మీ బిడ్డకు మీరే అండ. మీ బిడ్డకు అండగా ఉన్నది ఆ భగవంతుడు.. ప్రజలు మాత్రమే. మీకు మంచి చేశాను అనిపిస్తేనే ఈ యుద్ధంలో మీరే నాకు అండగా నిలవాలని సీఎం వైయస్ జగన్ విజ్ఞప్తి చేశారు. జగనన్న అమ్మ ఒడి పథకం నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా.. కురుపాం బహిరంగ సభలో సీఎం వైయస్ జగన్ ప్రసంగించారు.

### మన పిల్లలు ప్రపంచాన్ని ఏలాలన్న సంకల్పంతో..

ఏ తల్లైనా, తండ్రి అయినా తమ పిల్లలకు తమ కంటే గొప్పగా ఉండాలని, తాను పడిన కష్టాలు, ఆ పరిస్థితులు తమ పిల్లలకు రాకూడదని ఏ తల్లి,తండ్రైనా కోరుకుంటారు. వచ్చే తరం మనకంటే బాగుండాలనే కాకుండా ప్రపంచంలో పోటీని, ఆ సవాళ్లను మన బిడ్డలు తట్టుకుని నిలబడాలని, ప్రపంచాన్నే ఏలే పరిస్థితుల్లోకి మన పిల్లలు రావాలన్న గట్టి సంకల్పంతో మన ప్రభుత్వం నాలుగేళ్లుగా అడుగులు ముందుకు వేసింది. అందులో భాగంగానే ఈ రోజు అమ్మఒడి కార్యక్రమాన్ని ఇక్కడ నుంచి ప్రారంభిస్తున్నాం. పది రోజుల పాటు ప్రతిమండలంలోనూ పండగ వాతావరణంలో జరిగే ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అందరూ పాలుపంచుకుంటారు. ఆ అక్కచెల్లెమ్మలు, పిల్లలతో పాటు వాళ్లూ కూడా ఆ సంతోషంలో భాగస్వామ్యులవుతారు. తమ పిల్లలను బడికి పంపిస్తున్న నా అక్కచెల్లెమ్మలందరినీ నిండుమనస్సుతో అభినందిస్తున్నాను. 1వతరగతి నుంచి 12వతరగతి వరకూ చదివిస్తున్న 42.62 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు తద్వారా 83.15 లక్షల మంది పిల్లలకు మంచి చేస్తూ... రూ.6393 కోట్లు వాళ్ల బ్యాంకుల ఖాతాల్లో 10 రోజుల పండగ వాతావరణంలో జమ చేస్తారు. అన్ని ప్రభుత్వ స్కూళ్లు, ఎయిడెడ్, ప్రైయివేటు స్కూళ్లు, జూనియర్ కాలేజీల విద్యార్థుల అందరి తల్లులకు అమ్మఒడి వర్తింపచేస్తున్నాం.

### అంతర్జాతీయ స్థాయిలో....

గతంలో తెలుగుమీడియంలో మాత్రమే పాఠాలు చెప్పే స్కూళ్లలో నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోకి కూడా పిల్లలకుపాఠాలు ఎలా చెప్పాలి ? పిల్లలు ఆ స్థాయిలో ఎలా ఎదగాలి ? అని ఆలోచన చేస్తున్నది కూడా మీ జగన్ మామ ప్రభుత్వంలోనే. పిల్లలకు బైలింగువల్ టెక్ట్సుబుక్స్ అంటే ఒక పేజీ తెలుగు, మరో పేజీ ఇంగ్లిషు పక్కపక్కనే ఇవ్వడమే కాకుండా, బైజూస్ కంటెంట్ను మన పాఠాల్లోకి అనుసంధానం చేసే కార్యక్రమం ఈ నాలుగేళ్లలోనే జరిగింది.

### డిజిటల్ క్లాస్ రూములు...

6వతరగతి నుంచి ప్రతి క్లాస్రూమ్ను డిజిటలైజ్ చేసే కార్యక్రమంలో భాగంగా ప్రతి క్లాస్‌రూంనూ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ఫ్యానెల్స్‌ను తీసుకొచ్చి... వారికి సులభంగా చదువులు అర్థమయ్యే విధంగా డిజిటల్ బోధనను మీ జగన్ మామయ్య ప్రభుత్వం స్కూళ్లలోకి తీసుకొచ్చింది.

ఒకేరకమైన తిండి పిల్లలు తినలేరని, పౌష్టికాహారం ఉండాలని రోజుకొక మెనూతో పాటు చిక్కీ, రాగిజావ కూడా తీసుకొచ్చి గోరుముద్ద పేరుతో మంచి భోజనం ఉండాలని ఆలోచన చేసింది కూడా మీ జగన్ మామ ప్రభుత్వమే. పిల్లలు ఎదగాలి. ఎదిగే పిల్లల మెదడు ఎదగాలంటే సరైన పోషణ ఉండాలి. సరైన తిండి ఉండాలని ఆలోచన చేసి అంగన్వాడీలలో సైతం మార్పులు తీసుకొచ్చాం. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు సంపూర్ణ పోషణం అమలు చేస్తున్నాం. అదే గిరిజన ప్రాంతాల్లో అయితే సంపూర్ణ పోషణం ప్లస్ కూడా అమలు చేస్తున్నాం. ఇది కూడా మీ జగన్ మామ ప్రభుత్వంలోనే అమలవుతుంది.

### పెత్తందారీ విద్యావిధానాన్ని బద్దలుకొట్టి..

గిరిజన పిల్లలు, దళితుల పిల్లలు, బీసీ, మైనార్టీలు, పేదల పిల్లలు వీళ్లంతా ఎప్పటికీ చిన్న, చిన్న ఉద్యోగాలు చేసుకుని బ్రతకాలి. గ్రామాల్లో వీళ్లంతా చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకుని బ్రతకాలి. మరికొంత మంది కూలీలుగానూ, పనివారిగానే మిగిలిపోవాలన్న పెత్తందారీ విద్యావిధానాన్ని బద్దలుకొట్టి... నా గిరిజన పిల్లలు, నా దళితులు, బీసీలు, మైనార్టీ పిల్లలు పేదరికంలో ఉన్న పిల్లలు కూడా పెద్దల మాదిరిగానే ఇంగ్లిషు మీడియం చదువులతోపాటు, వాళ్ల బడుల్లో కూడా టోఫెల్, డిజిటల్ విద్యను సైతం వారి చేతుల్లో పెడుతుండడం అన్నది ప్రస్ఫుటంగా కనిపిస్తున్న మార్పు. ఇది కూడా ఈ నాలుగేళ్ల పాలనలో పాలనలోనే కనిపిస్తుంది.

### గిరిజనులను గుండెల్లో పెట్టుకున్న ప్రభుత్వం...

ఈ గిరిజన ప్రాంతానికి సంబంధించిన కొన్ని విషయాలు కూడా మీ అందరితో పంచుకుంటాను. మొట్టమొదటిసారిగా గిరిజనులను గుండెల్లో పెట్టుకున్న ప్రభుత్వం మీ బిడ్డ ప్రభుత్వం మాత్రమే. మీ బిడ్డ ప్రమాణ స్వీకారం చేసిన రోజున ఐదుమంది డిప్యూటీ సీఎంలు ఉంటే అందులో నా చెల్లెమ్మ పుష్పశ్రీవాణి మొట్టమొదట డిప్యూటీ సీఎంగా పనిచేసిన ఘనత నా చెల్లెమ్మకే దక్కుతుంది. ఈ రోజుకి కూడా మీ జగనన్న కేబినెట్లో గిరిజనుడు ఒక డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు. అధికారంలోకి రాగానే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ట్రైబల్ అడ్వైజర్ కమిటీని వేసిన చరిత్ర కూడా మనదే.

### ఉత్తరాంధ్రాకు 4 కొత్త మెడికల్ కాలేజీలు..

ఉత్తరాంధ్రకు సంబంధించిన ఈ ప్రాంతంలో కొత్తగా నాలుగు మెడికల్ కాలేజీలు రాబోతున్నాయి. ఒకటి పాడేరులో వేగంగా కడుతున్నారు. మరొకటి కురుపాంలో రాబోతోంది. మూడోది నర్సీపట్నంలో వేగంగా కడుతున్నారు. నాలుగోది విజయనగరంలో రేపు సంవత్సరం అడ్మిషన్లు రాబోతున్నాయి. వచ్చే నెల ట్రైబల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేయబోతున్నాం. ఇదే గిరిజనుల కోసం ఏకంగా 1,47,242 కుటుంబాలకు మేలు చేస్తూ ఆర్వోఎఫ్ఆర్ డీకేటీ పట్టాలు 3,62,737 ఎకరాలను పంచి పెట్టిన ప్రభుత్వం కూడా మీ బిడ్డ ప్రభుత్వమే. ఒక్క కురుపాంలోనే 21,311 కుటుంబాలకు 38,798 ఎకరాలు పంపిణీ చేశాం. అంతే కాకుండా వాళ్లందరికీ రైతు భరోసా సొమ్మును కూడా గత నాలుగేళ్లుగా ఇస్తున్న ప్రభుత్వం మనది.

### మంచిని జీర్ణించుకోలేక...

ఇంత మంచి చేస్తున్నా మనందరి ప్రభుత్వాన్ని... జీర్ణించుకోలేని వాళ్లు చాలా మంది ఉన్నారు. మనందరి ప్రభుత్వాన్ని జీర్ణించుకోలేక... 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో 14 ఏళ్లు సీఎంగా ఉండి కూడా ఏమీ చేయని ఓ నాయకుడు.. ఆ నాయకుడి కోసం 15 సంవత్సరాల పుట్టిన ఓ దత్తపుత్రుడు. వీళ్ల టీడీపీ.. అంటే టీ–తినుకో, డీ–దోచుకో, పీ–పంచుకో.. పార్టీతో కలిసి, దోచుకున్న అవినీతి సొమ్మును పంచుకుంటూ బొజ్జలు పెంచుకుంటూ బొజ్జ రాక్షసుల పత్రికలు, వారి టీవీలు ఇవన్నీ మనల్ని విమర్శిస్తున్నాయి.

### గతంలో 5 ఏళ్లు నోరెత్తని దత్తపుత్రుడు...

కానీ పూచీగా సంతకం పెట్టిన దత్తపుత్రుడు 5 సంవత్సరాల్లో ఒక్క మాటా మాట్లాడలేదు. అలాంటి ఈ దత్తపుత్రుడు, ప్యాకేజీ స్టార్.. ఈ రోజు ఓ లారీ ఎక్కాడు. దాని పేరు వారాహి అట. ఓ లారీ ఎక్కి ఊగిపోతూ.. మామూలుగా మాట్లాడడు. ఊగిపోతూ... తనకు నచ్చని వారిని చెప్పుతో కొడతానంటాడు, తాట తీస్తానంటాడు, గుడ్డలూడదీసి తంతానంటాడు. ఈ మనిషి నోటికి అదుపులేదు. నిలకడ లేదు. వారిలా పూనకం వచ్చినట్లు మనం ఊగుతూ మాట్లాడలేం. వారిలా మనం రౌడీల్లా మీసాలు మెలేయలేం. వారిలా మనం రౌడీల్లా తొడలు కొట్టలేం. వారిలా బూతులు తిట్టలేం. వారిలా నలుగురు నలుగురిని పెళ్లి చేసుకొని నాలుగేళ్లకోసారి భార్యనూ మార్చలేం. పెళ్లి అనే పవిత్ర వ్యవస్థను రోడ్డు మీదకు తీసుకొని రాలేం. వారిలా ఈ పనులు మనం చేయలేం. ఇవన్నీ కూడా వారికే పేటెంట్.

మన పునాదులు పేదల పట్ల ప్రేమలోంచి పుట్టాయి. రైతుల నుంచి వారి మమకారంలోంచి పుట్టాయి. అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మల పట్ల వారి బాధ్యతలోంచి మన పునాదులు పుట్టాయి. వారికి మాట ఇచ్చి మోసం చేయడం అనే వారి పునాదులు మన దగ్గరికి కూడా రావు.

# 41 ఎకరాలలో ఏపీఐఐసీ ఆటోనగర్

బేతంచెర్ల, జూన్ 28 (మనం న్యూస్) : 41 ఎకరాలలో ఏపీఐఐసీ ఆటోనగర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. అందుకు సంబంధించి బేతంచెర్లలో బుగ్గానిపల్లె వద్ద ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఇప్పటికే 7 ఎకరాలలో మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఆటోనగర్ మధ్యన జాతీయ రహదారి వెళుతున్నందున మరింత అభివృద్ధికి ఆస్కారముంటుందని మంత్రి తెలిపారు. ఎలక్ట్రిక్, వెల్డింగ్, లారీ విడిభాగాలు, సహా అన్నీ ఒకే చోట ఉండేలా వసతులు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. తద్వారా శ్రమ, సమయం వృథా కావన్నారు. డోన్ నియోజకవర్గంలో అభివృద్ధి ప్రజల భాగస్వామ్యం వల్ల సాధ్యమైందని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న వాటర్ గ్రిడ్, 100 పడకల ఆస్పత్రి, ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ మార్కెట్, జాతీయ రహదారి, ఐటీఐ హాస్టల్, వెటర్నరీ పాలిటెక్నిక్, షెఫర్డ్ ట్రైనింగ్ సెంటర్, ఐడీటీఆర్, కాలేజీలు, బస్ స్టాండ్, వాల్మీకి భవన్, వడ్డెర భవన్, బిల్వ స్వర్గం గుహలు, ప్రాచీన ఆలయాలు,పర్యాటక కేంద్రాలు, ప్రభుత్వ భవనాల వంటి అభివృద్ధి పనులు అనేకం పూర్తవుతున్నట్లు మంత్రి బుగ్గన వివరించారు. నలభైఏళ్లలో గత ప్రభుత్వాలు చేయలేని ఎన్నో పనులు నాలుగేళ్లలో..కోవిడ్ ని పక్కనపెడితే కేవలం రెండేళ్లలోనే అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, బేతంచెర్ల మున్సిపల్ చైర్మన్ చలం రెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విశ్వేశ్వర రావు, ఆర్డీవో వెంకటరెడ్డి, ఆటోనగర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరారెడ్డి, మద్దిలేటి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ రామచంద్రుడు, వైసీపీ సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రతిపక్షాలు, విపక్ష నేతలపై మంత్రి బుగ్గన మార్క్ పంచ్‌లు**

ప్రతిపక్షాలు, విపక్ష నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుస యాత్రలు చేస్తున్నా ప్రతిపక్షాలకు ప్రజాదరణ కరువైందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిలా పాదయాత్ర చేయడం ఎవరికి సాధ్యం కాదన్నారు. వారాహి యాత్ర చేస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పూటకోమాట మాట్లాడుతూ కాలక్షేపం చేస్తున్నారన్నారు. వారాహి యాత్ర చేస్తున్న నాలుగో రోజునే తానే సీఎం అని వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు. నారాలోకేశ్ 'యువగళం' అని మొదలుపెట్టి గళం విప్పే లోపు వారాహి వచ్చి..గళం విప్పకుండానే లోకేశ్ యాత్ర పక్కకు పోయిందన్నారు. వారాహి వాహనం ఎక్కిన పవన్ కళ్యాణ్ మొదటి రోజు పలకరింపులు, రెండో రోజు మీ చలవతో తాను సీఎం కావాలనుకుంటున్నట్లు, మూడో రోజు తానెందుకు ముఖ్యమంత్రి కాకూడదు అంటూ, నాలుగో రోజు నేనే కదా ముఖ్యమంత్రి అన్నట్లు మాట్లాడుతున్నారని మంత్రి బుగ్గన ఎద్దేవా చేశారు. ఇక నాలుగు రోజులకే జ్వరం బారిన పడ్డారని, జ్వరం తగ్గగానే టీడీపీకి 20 సీట్లిస్తానని పవన్ మాట్లాడతారేమోనని మంత్రి అన్నారు. ప్రజలకు చేసింది చెప్పి, చేయబోతున్నది వివరించే ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్ అన్నారు.




**పర్యటనలో తేనెటీగల దాడిలో గాయపడిన వారికి మంత్రి బుగ్గన పరామర్శ**

బేతంచెర్ల మండలం కనుమకింది కొట్టాల గ్రామంలో ఉన్న ఎర్రజాల గుహలను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పరిశీలించారు. గుహలకు ముందు ఒకటి రెండు చోట్ల కత్తితో కోసినట్లుగా విచిత్ర ఆకారంలో ఉన్న గుహలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు మంత్రి బుగ్గన కృషి చేస్తున్నారు. ఇప్పటికే చకచకా జరుగుతున్న పనులను ఆగస్ట్ కల్లా పూర్తి చేయాలని మంత్రి బుగ్గన అధికారులను ఆదేశించారు.

అయితే పరిశీలించడానికి వెళ్లిన ఆర్థిక మంత్రి సహా అధికారులు, ప్రజా ప్రతినిధుల బృందంపై గుహలలో ఉన్న తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేశాయి. మంత్రి బుగ్గన గన్ మెన్లు సహా, పోలీసు బృందం మంత్రి బుగ్గనను తేనెటీగలు కుట్టకుండా చుట్టుముట్టి నియంత్రించగలిగారు. అయితే తేనెటీగల దాడిలో 10 మందికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే మంత్రి బుగ్గన ఆదేశాలతో తన సిబ్బంది తేనెటీగల దాడిలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు ప్రయత్నం చేశారు. ఎక్కువగా తేనెటీగలు కుట్టిన వారిని స్థానిక బేతంచెర్ల శేషారెడ్డి పీహెచ్ సీకి తరలించే ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆస్పత్రికి వెళ్లి తీవ్రంగా గాయపడిన ఆరుమందిని పరామర్శించారు. చికిత్స జరుగుతున్న విధానాన్ని వైద్యులను అడిగి తెలుసుకుని బాధితులకు ధైర్యం చెప్పారు.ఘటన అనంతరం తేనెటీగల దాడిలో వ్యక్తిగత సిబ్బంది పరిస్థితిని ప్రత్యేకంగా మంత్రి అడిగి తెలుసుకున్నారు.



## టిడిపి మినీ మేనిఫెస్టో కరపత్రాల పంపిణీ

- టిడిపి నాయకుడు ధర్మవరం పెద్ద నాగిరెడ్డి

ప్యాపిలి, జూన్ 28, మనం న్యూస్ : 2024లో రాబోయే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చే లక్ష్యంతో భవిష్యత్తుకు గ్యారంటీ మినీ మేనిఫెస్టో కరపత్రాల పంపిణీ కార్యక్రమం ప్యాపిలి పట్టణంలో బుధవారం ఒకటో వార్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు ధర్మవరం పెద్ద నాగిరెడ్డి ఇంటింటికి వెళ్లి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ టిడిపి అధికారంలోకి వస్తే ఎలాంటి కార్యక్రమాలు చేస్తారో ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న సుంకయ్య, పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, అంకిరెడ్డి, గొల్ల రామ్మోహన్, మల్లికార్జున, గండికోట పెద్ద రామాంజనేయులు, ఖాజా పీర్, కొంగనపల్లి మధు, ఎస్‌కేవలి, పూజారి శివ కిషోర్ టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడిపల్లి మండల అభివృద్ధి అధికారిగా శ్రీనివాసన్



కుప్పం, జూన్ 28, మనం న్యూస్: గుడిపల్లి మండలం సంబంధించి అభివృద్ధి అధికారిగా ఆర్.శ్రీనివాసన్ బాధ్యతలు స్వీకరించారు ఆయనకు సిబ్బంది స్వాగతంపలికారు.




# యాషెస్ రెండో టెస్ట్‌లో గందరగోళం..!

## పిచ్ వైపు దూసుకొచ్చిన నిరసనకారులు

యాషెస్ సిరీస్లో భాగంగా ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య రెండో టెస్టు ప్రతిష్టాత్మక లారడ్స్ మైదానం బుధవారం ప్రారంభమైంది. మ్యాచ్లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ బౌలింగ్ ఎంచుకున్నాడు. మ్యాచ్ ప్రారంభమైన తొలి ఓవర్లో మైదానంలో ఒక్కసారిగా గందరగోళం చేసుకున్నది. 'జస్ట్ స్టాప్ ఆయిల్ గ్రూప్'నకు చెందిన ఇద్దరు నిరసనకారులు పిచ్వైపు దూసుకువచ్చారు. దాంతో కొద్దిసేపు ఆటకు అంతరాయం కలిగింది. గ్రూప్కు చెందిన నిరసనకారులు మైదానంలో ఆరెంజ్ పౌడర్ను చల్లేందుకు ప్రయత్నించగా.. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా ఆటగాళ్లు అడ్డుకున్నారు.

ఇంగ్లండ్ వికెట్ కీపర్ జానీ బెయిర్ స్టో ఓ నిరసనకారుడి పట్టుకొని.. అతన్ని 50 మీట్లరు దూరం మోసుకువెళ్లి, బౌండరీ హోర్డింగ్లను దాటుకుంటూ వెళ్లి సెక్యూరిటీ సిబ్బందికి అప్పగించాడు. మరో ఇద్దరు నిరసనకారులను ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, ఆస్ట్రేలియా బ్యాటర్ డేవిడ్ వార్నర్ అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో కొద్దిగా ఆరెంజ్ పౌడర్ మైదానంలో



పడిపోయింది. ఈ ఘటనలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు లండన్ మెట్రోపాలిటన్ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఘటన అనంతరం బెయిర్ స్టో డ్రెస్సింగ్ రూమ్కు వెళ్లి.. జెర్సీపై పడిన ఆరెంజ్ పౌడర్ను శుభ్రం చేసుకున్నాడు. అలాగే మైదానంలో పడిన ఆరెంజ్ పౌడర్ను గ్రౌండ్ స్టాఫ్ తొలగించారు.

# క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..

## కోలుకున్న బుమ్రా.. ఆ సిరీస్‌లో రీఎంట్రీ పక్కా

వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదలైన కొన్ని గంటల్లోనే టీమిండియా ఫ్యాన్స్కు మరో గుడ్ న్యూస్ తెలిసింది. గాయం కారణంగా ఏడాదిగా క్రికెట్కు దూరంగా ఉన్న టీమిండియా పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా దాదాపు కోలుకున్నట్లేనట.వెన్నునొప్పి కారణంగా చాలా ఇబ్బంది పడిన బుమ్రా.. ఈ ఏడాది మార్చిలో శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆ ఆపరేషన్ తర్వాత నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్సీయే)లో రికవర్ అవుతున్నాడు.బుమ్రా చివరగా భారత్ తరఫున గతేడాది సెప్టెంబరులో ఆడాడు. గాయంతో కొన్ని నెలలు ఆటకు దూరమైన తర్వాత.. టీ20 వరల్ కప్పు దృష్టిలో ఉంచుకున్న సెలెక్టర్లు అతన్ని ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్కు ఎంపిక చేశారు. ఆ సిరీస్లో బుమ్రా గాయం తిరగబెట్టింది. దీంతో అతను మళ్లీ ఆటకు దూరమయ్యాడు. అప్పటి నుంచి క్రికెట్ ఆడలేదు. ఐపీఎల్లో కూడా అతను ఆడలేదు.డబ్ల్యూటీసీ ఫైనల్లో కూడా బుమ్రా లేని లోటు స్పష్టంగా కనిపించింది. ఈ క్రమంలో బుమ్రా కోలుకుంటున్నట్లు ఎన్సీయేకు సంబంధించిన ఒక వ్యక్తి వెల్లడించాడు. ప్రస్తుతం ఎన్సీయేలో బుమ్రా ఏడు ఓవర్లపాటు బౌలింగ్ చేస్తున్నాడట. ఈ క్రమంలోనే ఆగస్టులో ఐర్లాండ్తో భారత్ ఆడే టీ20 సిరీసులో అతను పునరాగమనం చేస్తాడని వార్తలు వస్తున్నాయి. ఈ టీ20ల కోసం కుర్రాళ్లతో కూడిన జట్టుతో కలిసి బుమ్రా ఆడతాడని సమాచారం.'ఇలాంటి గాయాల నుంచి ఫలానా టైం నాటికి కోలుకోవాలని అని టైం లైన్ పెట్టుకోవడం కుదరదు. ఎందుకంటే వీటిని నిరంతరం మానిటర్ చేస్తూనే ఉండాలి. అయితే బుమ్రా మాత్రం చాలా బాగా కోలుకుంటున్నాడని చెప్పాలి. ఎన్సీయే నెట్స్లో అతను తాజాగా ఏడు ఓవర్లపాటు బౌలింగ్ చేశాడు. ఆరంభంలో చాలా లైట్ వర్క్అవుట్లు, చిన్న బౌలింగ్ సెషన్స్లో మాత్రమే అతను పాల్గొన్నాడు. దాంతో పోల్చుకుంటే ఇలా ఏడు ఓవర్లు వేస్తున్నాడంటే బుమ్రా బాగా కోలుకున్నట్లే' అని సదరు వ్యక్తి తెలియజేశాడు.వచ్చే నెలలో బుమ్రా కొన్ని ప్రాక్టీస్ మ్యాచులు ఆడతాడని, ఆ తర్వాతనే బుమ్రా ఫిట్నెస్పై ఒక అంచనాకు వస్తారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే టీమిండియా మాజీ కండిషనింగ్ కోచ్ రామ్జీ శ్రీనివాసన్ కూడా పేసర్ల ఫిట్నెస్ చాలా ముఖ్యం అని చెప్పాడు. అలాగే బుమ్రాను మరీ తొందరపెడితే అసలుకే ఎసరు వస్తుందని మాజీ కోచ్ రవిశాస్త్రి చేసిన హెచ్చరికలను గుర్తుచేశాడు. బుమ్రాను తొందర పెట్టకపోవడమే మంచిదన్నాడు.

# భారత్ - పాక్ మ్యాచ్ ఎఫెక్ట్..

## ఒక్క రోజుకు హోటల్ రూమ్ అద్దె లక్ష రూపాయలు

అహ్మదాబాద్లో హోటల్ రూమ్ రేట్లు రాకెట్ వేగంతో పెరిగిపోయాయి. కేవలం ఒక్క రోజు కోసమే లక్ష రూపాయల దాకా కూడా వసూలు చేస్తున్నారు. నిన్న మొన్నటి దాకా ఒక్కరోజుకు రూ.5వేల నుంచి రూ.8వేల దాకా ఉన్న అద్దెను రూ.40వేల నుంచి రూ.లక్ష వరకు పెంచేశారు. ఏంటి ఒక్కరోజులోనే అంతలా ఎందుకు పెంచేశారని ఆలోచిస్తున్నారా? వన్డే వరల్ కప్ షెడ్యూల్ను నిన్ననే ఐసీసీ విడుదల చేయడమే ధరల పెంపునకు ప్రధాన కారణం.అక్టోబర్ 5 నుంచి ప్రారంభం కానున్న వన్డే వరల్ కప్ మ్యాచ్లో తొలి మ్యాచ్, ఫైనల్ సహా ఐదు మ్యాచ్లు అహ్మదాబాద్లోనే జరుగుతున్నాయి. మరీ ముఖ్యంగా చిరకాల ప్రత్యర్థులైన భారత్, పాక్ జట్లు అక్టోబర్ 15వ తేదీన అహ్మదాబాద్ వేదికగా తలపడనున్నాయి. దాయాదీ దేశాల మధ్య ఫైట్ అంటే క్రికెట్ అభిమానులకు ఎంత క్రేజ్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. కచ్చితంగా ఈ మ్యాచ్ను చూసేందుకు దేశంలోని నలుమూలల నుంచి కచ్చితంగా క్రికెట్ ఫ్యాన్స్ తరలివస్తారు. ఇదే అదను అని భావించి అహ్మదాబాద్లోని హోటల్ యాజమాన్యాలు ఆ తేదీన రూమ్ టారిఫ్లను 10 రెట్లు పెంచేసింది. సాధారణ రోజుల్లో రూ.5,000 నుంచి రూ.8,000 వరకు ఉండే ఫైవ్ స్టార్ హోటల్ గది




అద్దెను ఏకంగా రూ.40 వేల నుంచి రూ.లక్ష వరకు పెంచేశారు.బుకింగ్ డాట్కామ్ వెబ్సైట్ ప్రకారం.. ఐటీసీ హోటల్లో జూలై 2వ తేదీన ఒక డీలక్స్ రూమ్కి ఒక్కరోజు అద్దె రూ.5,699 ఉండగా.. అదే హోటల్లో అదే గదికి అక్టోబర్ 15న రూ.71,999 ఛార్జ్ చేస్తున్నారు. అదే ప్రైడ్ హోటల్లో 36,180 వసూలు చేస్తున్నారు. అక్టోబర్ 15వ తేదీన ఐటీసీ నర్మదా, మారియట్, హయత్, తాజ్ స్కైలైన్ సహా అహ్మదాబాద్లోని పలు ఫైవ్ స్టార్ హోటల్స్లో ఒక్క రూం కూడా ఖాళీగా లేకపోవడం గమనార్హం.

మనం సినిమా
manamcine




# నేడే 'చంద్రముఖి - 2' భారీ అప్‌డేట్

ఇటీవల రుద్రుడు మూవీ ద్వారా ఆడియన్స్ ముందుకి వచ్చిన రాఘవ లారెన్స్ ప్రస్తుతం హర్రర్ యాక్షన్ మూవీ చంద్రముఖి 2 సినిమా చేస్తున్నారు. కాగా చంద్రముఖి మొదటి భాగం అన్ని భాషలలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా తెలుగు వెర్షన్ భారీ విజయం నమోదు చేసింది. కాగా విషయం ఏమిటంటే, నేడు సాయంత్రం 5 గంటలకు చంద్రముఖి 2 కి సంబంధించిన భారీ అప్డేట్ను అందించనున్నట్లు తాజాగా మేకర్స్ తమ సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా ప్రకటించారు. అయితే ఇది సినిమా విడుదల తేదీకి సంబంధించినది కావచ్చని తెలుస్తోంది. చంద్రముఖి 2 సెప్టెంబర్ నెలలో ప్రేక్షకుల ముందుకు రానుందని అంటున్నాయి సినీ వర్గాలు. జాతీయ అవార్డు గ్రహీత కంగనా రనౌత్ ఇందులో కథానాయిక గా నటిస్తుండటంతో హైప్ మరో స్థాయికి తీసుకెళ్లింది. పి వాసు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎంఎం కీరవాణి దీనికి స్వరాలు సమకూరుస్తున్నారు.

# చిరుకి త్రిష గ్రీన్ సిగ్నల్

మెగాస్టార్ చిరంజీవి బంగార్రాజు ఫేం కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో సినిమా చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. సుస్మిత కొణిదెల హోం బ్యానర్ గోల్ బాక్స్ ఎంటర్టైన్మెంట్ ఈ చిత్రాన్ని తెరకెక్కించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ గాసిప్ ఒకటి ఫిలింనగర్ సర్కిల్లో చక్కర్లు కొడుతోంది. చిరంజీవి, త్రిష కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుందన్న వార్త టాక్ ఆఫ్ ది టౌన్గా మారింది. ఈ ఇద్దరూ స్టాలిన్లో కలిసి నటించారు. గతంలో ఆచార్య సినిమాతో చిరు-త్రిష మళ్లీ సిల్వర్ స్క్రీన్పై మెరువబోతున్నారని వార్తలు రాగా.. సృజనాత్మక విభేదాల కారణంగా వర్కవుట్ కాలేదు. అయితే కళ్యాణ్ కృష్ణ ఇటీవలే త్రిషను సంప్రదించగా.. సినిమాకు ఒకే చేసిందని ఇన్సైడ్ టాక్. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని తెలుస్తోంది. అయితే 17 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత కలిసి నటించబోతున్నారన్నమాట. కళ్యాణ్ కృష్ణ సినిమా తండ్రీకొడుకుల స్టోరీతో రాబోతుండగా.. చిరంజీవి తండ్రి పాత్రలో కనిపించనున్నాడని తెలుస్తోంది.లేటెస్ట్ టాక్ ప్రకారం చిరంజీవి భార్య పాత్రలో త్రిష నటించనుంది. టైటిల్తోపాటు ఇతర వివరాలై త్వరలోనే క్లారిటీ ఇవ్వనుంది చిరు టీం. ఈ చిత్రం ఆగస్టులో గ్రాండ్గా ప్రారంభం కానుంది. మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్ట్ పొన్నియన్ సెల్వన్ ఫ్రాంఛైజీ సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ విజయాలు అందుకుంది త్రిష. ప్రస్తుతం లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో విజయ్ నటిస్తోన్న లియోలో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ మూవీలో తన పాత్ర షూటింగ్ పూర్తి చేసింది త్రిష. మరోవైపు చిరంజీవి ప్రస్తుతం మెహర్ రమేశ్ దర్శకత్వంలో భోళాశంకర్ చిత్రంలో నటిస్తున్నాడు.



# విజయ్ ఆంటోని కొత్త సినిమాకు మోక్షం

బిచ్చగాడు సిరీస్తో విజయ్కు తెలుగులో ఓ రేంజ్లో మార్కెట్ ఏర్పడింది. మొన్న రిలీజైన బిచ్చగాడు సీక్వెల్ డిజాస్టర్ టాక్తోనే డిస్ట్రిబ్యూటర్లకు సుమారు ఐదు కోట్ల లాభాలు తెచ్చిపెట్టాయంటే మాములు విషయం కాదు. లేటెస్ట్గా ఓటీటీలో రిలీజైన అక్కడ కూడా తిరుగలేని రెస్పాన్స్ తెచ్చుకుంది. ప్రస్తుతం విజయ్ నటించిన హత్య సినిమాన కూడా తెలుగులో భారీ స్థాయిలోనే రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాడట. ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రయిలర్ సైతం ఈ సినిమాపై మంచి బజ్నే క్రియేట్ చేశాయి. తాజాగా మేకర్స్ ఈ సినిమా రిలీజ్ డేట్ను ప్రకటించారు. ఈ సినిమాను జూలై 21న ప్రేక్షకులు ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమాలో విజయ్ డిటెక్టీవ్గా కనిపించనున్నాడు. క్రైమ్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో విజయ్కు జోడీగా నందితా శ్వేత, నంబెస్సాన్ రమ్య, మహిమా నంబియార్లు నటిస్తున్నారు. ఇన్ఫినిటి ఫిలింస్ వెంచర్స్ నిర్మిస్తున్న లీలా అనే కీలక పాత్రలో ఖిలాడీ, హిట్ సినిమాల బ్యూటీ మీనాక్షీ చౌదరి నటించింది. ప్రస్తుతం ఈ సినిమా ప్యాచ్ వర్క్ను పూర్తి చేసుకుంటంది. త్వర లోనే ప్రమోషన్లు కూడా స్టార్ట్ చేయనుంది. నిజానికి ఈ సినిమా బిచ్చగాడు కంటే ముందే విడుదల కావాల్సి ఉంది. కానీ పలు కారణాల వల్ల పోస్ట్ పోన్ అవుతూ వచ్చింది.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.